# మహి న్యూస్

www.mahinewsindia.com

MAHI NEWS

Epaper: https://epaper.mahinewsindia.com

తెలుగు దినపత్రిక



విలేకరులు కావలెను

మహి న్యూస్

ఆంధ్రప్రదేశ్‌లో వెలువడుతున్న మహి న్యూస్ తెలుగు దినపత్రికకు ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ, మండలాల విలేకరులు కావలెను. తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలను రాయగలిగి ఉన్న వారికి, వార్తలను టైపు చేయగలిగి ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

-: సంప్రదించండి :-

9059585898



ఆంధ్రప్రదేశ్,తెలంగాణ. | సంపుటి : 02 | సంచిక : 200 | ఎడిటర్ : నీలి రామసుబ్బయ్య, | పేజీలు : 8 | వెల రూ. 2 | మంగళవారం -20 - అక్టోబర్ - 2026

Published From :YSR Kadapa circulated by Kurnool I Anatapuram I Chittoor I East & West Godavari I Guntur I Krishna I Nellore I Srikakulam I Visakhapatnam I Vijayanagaram I Prakasham & Hyderabad & Telangana




### అల్లూరి ఏజెన్సీలో 50 నుంచి 60 శాతం స్థానాల్లో పోటీ చేస్తాం: నాగబాబు

- అరకులో జరిగిన జనసేన పార్టీ సమావేశంలో నాగబాబు కీలక వ్యాఖ్యలు
- గిరిజన సమస్యల పరిష్కారంపై పవన్ కల్యాణ్ ప్రత్యేక దృష్టి సారించారన్న ఎమ్మెల్సీ
- పొత్తుల చర్చల నేపథ్యంలో నాగబాబు వ్యాఖ్యలకు రాజకీయ ప్రాధాన్యం

## హింసా రాజకీయాలతో రాష్ట్రానికి తీవ్ర నష్టం జరుగుతుంది

### దావూద్ ఇబ్రహీంలా బెంగళూరు నుంచి అరాచకాలు నడిపిస్తున్నారని ఆరోపణ

- ★ దావూద్ ఇబ్రహీం ఎక్కడో ఉండి నేరసామ్రాజ్యం నడిపిస్తుంటాడు.. ఇతడు కూడా అంతే!: సీఎం చంద్రబాబు
- ★ గత స్థానిక ఎన్నికల్లో బలవంతపు ఏకగ్రీవాలు, దౌర్జన్యాలపై తీవ్ర విమర్శలు
- ★ నేరస్థులపై కఠిన చర్యలు తప్పవని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని పిలుపు



అమరావతి: ఎక్కడున్నాడో తెలియకుండా దావూద్ ఇబ్రహీం తన మాఫియా సామ్రాజ్యాన్ని నడిపిస్తుంటాడని, ప్రస్తుతం గొడ్డలి పార్టీ అధ్యక్షుడు కూడా అదే తరహాలో బెంగళూరులో ఉంటూ రాష్ట్రంలో అరాచకాలు సృష్టిస్తున్నాడని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర విమర్శలు చేశారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుంటే, గొడ్డలి పార్టీ మాత్రం ఇప్పటికీ వినాశనానికే మిగతా 2 లో

### రోడ్డు వేస్తే ట్రాక్టర్ తో దున్నేశారు.. ఇదేం పైశాచిక ఆనందం?: చంద్రబాబు



- ఉండవల్లిలో చంద్రబాబు మీడియా సమావేశం
- స్థానిక ఎన్నికల నేపథ్యంలో ప్రత్యర్థి పార్టీపై చంద్రబాబు విమర్శలు
- మెగా డీఎస్సీని అడ్డుకోవాలని వందల సార్లు కోర్టుకెళ్లారని ఆగ్రహం
- 855 సేవలపై ప్రజల అభిప్రాయం తీసుకుని జవాబుదారీతనం పెంచామని వెల్లడి

8విధ్వంసంతో దెబ్బతిన్న ఏపీ బ్రాండ్‌ను పునరుద్ధరించామని

### ఏపీలో స్థానిక సమరం.. జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల షెడ్యూల్ ఇదే!



- ఏపీలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల
- నవంబర్ 3న పోలింగ్, నవంబర్ 5న ఓట్ల లెక్కింపు, ఫలితాల వెల్లడి
- మొత్తం 659 జెడ్పీటీసీ, 9829 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు
- అక్టోబర్ 21 నుంచి 23 వరకు నామినేషన్ల స్వీకరణ
- జెడ్పీటీసీ అభ్యర్థికి రూ.8 లక్షలు, ఎంపీటీసీకి రూ.4 లక్షల ప్రచార ఖర్చు పరిమితి



### విజయ్ పార్టీకి రూ.13.3 కోట్ల విరాళాలు.. 99 శాతం ఇద్దరు మంత్రుల నుంచే!

- విజయ్ టీవీకేకు 2025-26లో రూ.13.3 కోట్ల విరాళాలు
- మొత్తం విరాళాల్లో ఆధవ్ అర్జున, ఆర్‌వీ రంజిత్‌కుమార్ నుంచే 99 శాతం విరాళాలు
- రూ.8.2 కోట్లు అందించిన ఆధవ్ అర్జున
- రంజిత్‌కుమార్ రూ.5 కోట్ల విరాళం



### నారా లోకేశ్‌తో మిజోరం సీఎం భేటీ.. మున్సిపల్ ఎన్నికలపై విపక్షాలకు లోకేశ్ చురకలు

- ఉండవల్లిలో మంత్రి లోకేశ్‌ను కలిసిన మిజోరం సీఎం లాల్‌దుహోమా
- పురపాలక ఎన్నికలకు 22,800కు పైగా నామినేషన్లు దాఖలయ్యాయన్న లోకేశ్
- ప్రజాస్వామ్యం వర్ధిల్లుతోందని చెప్పడానికి నిదర్శనమని వ్యాఖ్య

## రోడ్డు ధ్వంసం చేసిన వారిపై నాన్ బెయిలబుల్ కేసు పెట్టండి..

- నష్టాన్ని వారి నుంచే వసూలు చేయండి: పవన్ కల్యాణ్
- తిరుపతి జిల్లాలో కొత్తగా వేసిన రోడ్డును ధ్వంసం చేసిన ఘటన
- వైసీపీ నేత సుబ్బారెడ్డిపై నాన్ బెయిలబుల్ కేసు నమోదుకు పవన్ ఆదేశం
- నష్టాన్ని నిందితుల నుంచే వసూలు చేయాలని అధికారులకు సూచన

ప్రభుత్వ ఆస్తుల ధ్వంసం క్షమించరాని నేరమన్న డిప్యూటీ సీఎం

- 'పల్లె పండుగ 3.0' కింద వారం క్రితమే రోడ్డు నిర్మాణం



అమరావతి: ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని, వారిని ఏమాత్రం ఉపేక్షించేది లేదని ఏపీ డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. తిరుపతి జిల్లా, పుల్లంపేట మండలం మిగతా 2 లో

### కన్నెపల్లి పంప్‌హౌస్‌ను సందర్శించిన కవిత.. ప్రభుత్వానికి హెచ్చరిక

#### నవంబర్ చివరికల్లా కాఫర్‌డ్యామ్ నిర్మించాలని కవిత డిమాండ్

- లేదంటే పంప్‌హౌస్ వద్ద ఆందోళన చేస్తామని హెచ్చరిక
- మేడిగడ్డను చూపి రైతులను నష్టపరచవద్దని ప్రభుత్వానికి సూచన



హైదరాబాద్: తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మిగతా 2 లో




### మహేశ్ కుమార్ గౌడ్, పొంగులేటి, గడ్డం వంశీకృష్ణకు బీఆర్ఎస్ లీగల్ సెల్ నోటీసులు

- బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ, లీగల్ సెల్ ఇన్‌ఛార్జ్ సోమ భరత్ కుమార్ ఈ నోటీసులు
- ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను సహించబోం
- పరువు నష్టం సహా వర్తించే చట్టాల ప్రకారం తదుపరి న్యాయపరమైన చర్యలు చేపడతాం
- సోషల్ మీడియా ఖాతాల్లో చేసిన సంబంధిత పోస్టులను తక్షణమే బేషరతుగా తొలగించి, తప్పుడు ప్రచారాన్ని ఉపసంహరించుకోవాలి

## రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోంది

### మహిళల ఆర్థిక స్వావలంబన దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది

- రూ.2,500 కోట్లతో ఆలయాల ఆధునికీకరణ
- ఏన్కూరు నుంచి నాచారం కొండ వరకు రూ.44 కోట్లతో నాలుగు వరుసల రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన
- భద్రాచలం రామాలయాన్ని రూ.276 కోట్లు
- బాసర శ్రీ జ్ఞానసరస్వతి అమ్మవారి ఆలయాన్ని రూ.354 కోట్లతో అభివృద్ధి చేస్తున్నాం
- నాచారం నుంచి ఉమ్మడి జిల్లాలను కలుపుతూ జూలూరుపాడు వరకు రహదారి మంజూరు చేయాలి



హైదరాబాద్: రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని, రూ.2,500 కోట్లతో ఆధునికీకరణ పనులు చేస్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లా ఏన్కూరు మండలం గార్లఒడ్డు శ్రీ లక్ష్మీనరసింహస్వామి, నాచారం శ్రీ అద్భుత వేంకటేశ్వరస్వామి ఆలయాలను ఆదివారం భట్టి ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్‌లతో కలిసి దర్శించుకున్నారు. ఏన్కూరు నుంచి నాచారం కొండ వరకు రూ.44 కోట్లతో మిగతా 2 లో



### కరవు, ఎల్ నినో ఎఫెక్ట్.. రంగంలోకి దిగిన టీజీ ప్రభుత్వం, ఆరుగురు మంత్రులతో కమిటీ

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు కమిటీ ఛైర్మన్ బాధ్యతలు
- కమిటీలో మొత్తం ఆరుగురు మంత్రులకు చోటు
- కరవు పరిస్థితులను పర్యవేక్షించి ప్రభుత్వానికి సిఫారసులు చేయనున్న కమిటీ

హైదరాబాద్: రాష్ట్రంలో నెలకొన్న కరవు, ఎల్ నినో

# టీవీకేకు రూ.13.3 కోట్ల విరాళాలు, 99 శాతం ఆ ఇద్దరి నుంచే!



చెన్నై: తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ స్థాపించిన టీవీకే (౧ఎఖ - తమిళగ వెట్రి కళగం) పార్టీకి 2025--26 ఆర్థిక సంవత్సరంలో విరాళాల రూపంలో రూ. 13.3 కోట్లు వచ్చాయి.ఈ మొత్తం విరాళాల్లో 99 శాతానికి పైగా సొమ్ము కేవలం ఇద్దరి మంత్రుల నుంచే రావడం గమనార్హం. భారత ఎన్నికల సంఘానికి సమర్పించిన నివేదికల ద్వారా టీవీకే పార్టీకి వచ్చిన విరాళాల గురించి ఈ విషయాలు వెలుగులోకి వచ్చింది. నలుగురు దాతల నుండి స్వచ్ఛంద విరాళాల రూపంలో రూ. 13.3 కోట్లు స్వీకరించినట్లు విజయ్ నేతృత్వంలోని టీవీకే ఈసీకి సమర్పించిన నివేదికలో పేర్కొంది. ఇందులో 99 శాతం నిధులు క్రీడలు మరియు ప్రజాపనుల శాఖ మంత్రి ఆదవ్ అర్జున, మరో మంత్రి ఆర్.వి. రంజిత్‌కుమార్ నుండే అందాయి. ఎన్నికల సంఘానికి సమర్పించిన వివరాల ప్రకారం ఆదవ్ అర్జున రూ. 8.2 కోట్లు, రంజిత్‌కుమార్ రూ. 5 కోట్లు విరాళంగా ఇచ్చారు. మొత్తం విరాళాలలో 60 శాతానికి పైగా వాటాతో, ఆదవ్ అర్జున ఈ పార్టీకి అతిపెద్ద దాతగా నిలిచారు. వీరితో పాటు, మరో తూత్తుకుడికి చెందిన 'స్నో షో' డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో రూ. 5 లక్షలు ఇచ్చింది. అదే చిరునామాతో ఉన్న 'స్నో ఎక్స్‌పోర్ట్స్ ఱ ఇంపోర్ట్స్' కంపెనీ కూడా ణణ ద్వారా మరో రూ. 5 లక్షలు విరాళంగా అందించింది. మరోవైపు తమిళనాడులోని ఇతర ప్రధాన పార్టీలకు వచ్చి విరాశాలను పరిశీలిస్తే 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఏఐఏడీఎంకే సుమారు రూ. 161.35 కోట్ల స్వచ్ఛంద విరాళాలను పొందినట్లు ఎన్నికల సంఘం గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఇందులో కోల్‌కతాకు చెందిన 'ట్రైగర్ అసోసియేట్స్' సంస్థ రూ. 135 కోట్లు విరాళంగా ఇచ్చి, అతిపెద్ద దాతగా నిలిచింది.ఇక డీఎంకే సుమారు రూ. 191.19 కోట్ల విరాళాలను స్వీకరించగా, ఇందులో కూడా 'ట్రైగర్ అసోసియేట్స్' సంస్థే రూ. 125 కోట్లతో అతిపెద్ద దాతగా నిలవడం విశేషం. కాగా 'ట్రైగర్ అసోసియేట్స్' సంస్థ ప్రముఖ లాటరీ వ్యాపారి సంటియాగో మార్టిన్‌కు సంబంధించిన వ్యాపార భాగస్వామితో అనుసంధానమై ఉంది. ఈ సంస్థ డెసిగ్నేటెడ్ పార్ట్‌నర్ సుబ్బయ్యన్ నాగరాజన్, సంటియాగో మార్టిన్‌కు సుదీర్ఘకాలంగా వ్యాపార భాగస్వామిగా ఉన్నట్లు కార్పొరేట్ రికార్డుల ద్వారా తెలుస్తోంది. 2024 ఫిబ్రవరిలో సుప్రీంకోర్టు ఎలక్టోరల్ బాండ్ల పథకాన్ని రద్దు చేయడానికి ముందు, మార్టిన్ కు చెందిన 'ఫ్యూచర్ గేమింగ్ అండ్ హోటల్ సర్వీసెస్' సంస్థే అత్యధికంగా ఎలక్టోరల్ బాండ్లను కొనుగోలు చేసింది. ఆ పథకం ద్వారా ఫ్యూచర్ గేమింగ్ సంస్థ డీఎంకే పార్టీకి రూ. 509 కోట్లు విరాళంగా ఇచ్చినట్లు గతంలో బయటపడిన సంగతి తెలిసిందే. ని

## రాజకీయ రణరంగం వేళ.. రాహుల్ వియత్నాం టూర్



న్యూఢిల్లీ: ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా నిరసనలు చేపడుతున్న వేళ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆకస్మికంగా వియత్నాం బయలుదేరి వెళ్లారు. ఆదివారం మధ్యాహ్నం 1:35 గంటల సమయంలో ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ఆయన హనోయ్ బయలుదేరినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. అయితే, ఈ పర్యటన వ్యక్తిగతమైనదా లేక అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనేందుకా అనే అంశంపై కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన విడుదల చేయలేదు. కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేష్ కుమార్‌ను లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్న తరుణంలో ఈ పర్యటన చోటుచేసుకుంది. బీజేపీతో కలిసి ఎన్నికల సంఘం 'ఓట్ల చోరీ' చేస్తోందని రాహుల్ గాంధీ ఆరోపించారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆదేశాలతో సీఈసీ పని చేస్తున్నారని పేర్కొంటూ, ఎస్ఐఆర్ ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని, జ్ఞానేష్ కుమార్ తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ కూడా దాఖలు చేశారు. వియత్నాం పర్యటనకు వెళ్లడానికి ముందు ఆదివారం గోవాలోని మార్గావ్‌లో జరిగిన బహిరంగ సభలో రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రణాళికతో, అమిత్ షా అమలు చేస్తూ, సీఈసీ జ్ఞానేష్ కుమార్ ద్వారా ఓట్ల దొంగతనానికి పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. తమ చర్యలకు మోదీ, అమిత్ షా, జ్ఞానేష్ కుమార్ తప్పకుండా న్యాయపరంగా మూల్యం చెల్లించుకోక తప్పదని, వారిని ఎట్టిపరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని ఆయన హెచ్చరించారు. రాహుల్ గాంధీ విదేశీ పర్యటనలపై భారతీయ జనతా పార్టీ ఎప్పటిలాగే తీవ్ర విమర్శలు గుప్పించింది. దేశంలో కీలక రాజకీయ పరిస్థితులు ఉన్నప్పుడు ఆయన విదేశాలకు వెళ్లడంపై ప్రశ్నిస్తూ, గతంలో జనవరిలో కూడా ఆయన వియత్నాం వెళ్లిన విషయాన్ని ప్రస్తావించింది. విదేశీ వేదికలపై ప్రధాని మోదీని, భారత ప్రభుత్వాన్ని విమర్శిస్తూ దేశ ప్రతిష్టను దిగజార్చేలా ఆయన వ్యవహరిస్తున్నారని, ఆయనను విదేశాలకు ఎవరు ఆహ్వానిస్తున్నారో కాంగ్రెస్ పార్టీ బహిర్గతం చేయాలని బీజేపీ డిమాండ్ చేసింది.

## మణిపూర్‌లో మళ్లీ హింస - ఒకరు మృతి, పలువురికి గాయాలు



తౌబాల్: మణిపూర్‌లోని తౌబాల్ జిల్లా పరిధిలోని ఖంగాబోక్ గ్రామంలో ఆదివారం రాత్రి సంగీత కచేరీ జరుగుతుండగా గుర్తుతెలియని వ్యక్తులు రాళ్లు రువ్వడంతో ఒక్కసారిగా ఉద్రిక్తత మొదలైంది. ఈ వివాదం కాస్తా రెండు వర్గాల మధ్య తీవ్ర ఘర్షణకు దారితీసింది. ఖంగాబోక్, సంగైయుంఫమ్ పరిసర ప్రాంతాల్లో ఇరువర్గాలు పరస్పరం రాళ్లు విసురుకోవడంతో పాటు కొన్ని ఇళ్లు, వాహనాలకు నిప్పంటించారు.ఈ ఘర్షణల సమయంలో దుండగులు జరిపిన కాల్పుల్లో తలకు తీవ్ర గాయమైన లైశ్రామ్ రాకేష్ అనే వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించగా, రాళ్ల దాడిలో గాయపడిన పలువురు ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అసాంఘిక శక్తుల వల్ల శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ఉండేందుకు జిల్లా మేజిస్ట్రేట్ 'భారతీయ నాగరిక్ సురక్షా సంహిత' (బీఎన్ఎస్ఎస్) సెక్షన్ 163 కింద రాత్రి 11 గంటల నుంచి ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రాకూడదని నిషేధాజ్ఞలు జారీ చేశారు. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు అదనపు రాష్ట్ర, కేంద్ర భద్రతా బలగాలను సంఘటనా స్థలానికి తరలించారు. భద్రతా బలగాల మోహరింపుతో సోమవారం ఉదయానికి రెండు గ్రామాల్లో పరిస్థితి అదుపులోకి వచ్చిందని, ప్రస్తుతం పరిస్థితి ప్రశాంతంగా ఉందని పోలీసు వర్గాలు వెల్లడించాయి.ు

## తెలుగు ప్రజలకు వైఎస్ జగన్ విజయదశమి శుభాకాంక్షలు



తాడేపల్లి: తెలుగు ప్రజలకు వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. లోక కంఠకుడైన మహిషాసురుడిని జగన్మాత సంహరించినందుకు.. చెడుపై మంచి, దుష్ట శక్తులపై దైవ శక్తుల విజయానికి ప్రతీకగా జరుపుకునే పండగే విజయదశమని తెలిపారు. చెడు ఎంత దుర్మార్గమైనదైనా, ఎంత శక్తిమంతమైనదైనా.. అంతిమ విజయం మంచినే వరిస్తుందన్నారు. "ఆ జగన్మాత ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా సుఖ శాంతులతో, సిరి సంపదలతో తులతూగాలనీ.. రాష్ట్రంలోని ప్రతి ఒక్క కుటుంబానికి విజయాలు సిద్ధించాలనీ.. ఆ కనకదుర్గమ్మవారి దీవెనలు, ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుకుంటున్నాను" అని వైఎస్ జగన్ తెలిపారు.

# యుగయుగాలకూ శుభదినమిది

అత్యంత ప్రాచీన కాలంలో దసరా కేవలం ఒక మతపరమైన పండగలా కాకుండా ప్రకృతి ఆరాధనగా మహావీరుల పరాక్రమ ప్రదర్శనగా, రాజ్యాల దిగ్విజయ యాత్రలకు శుభారంభ సూచికగా జరుగుతూ వచ్చింది. ప్రాచీన గ్రంథాల ప్రకారం చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా విజయదశమి పర్వదినాన్ని దేశవిదేశాలలో జరుపుకొంటున్నాము. ప్రాచీన మధ్య యుగాలలో భారత దేశాన్ని పరిపాలించిన రాజులు దసరాను అత్యంత వైభవంగా, అధికారికంగా నిర్వహించేవారు. విజయనగర సామ్రాజ్యం దక్షిణ భారత దేశంలో దసరా వేడుకలకు పెట్టింది పేరు. రాయలకాలంలో 'మహా నవమి దిబ్బ' కేంద్రంగా పదిరోజులపాటు దసరావేడుకలు అంబరాన్నంటేలా జరిగేవని చరిత్ర చెబుతోంది. ఆ కాలంలో ఏనుగుల ప్రదర్శనలు, మల్లయుద్ధాలు, సాంస్కృతిక ప్రదర్శనలు అద్భుతంగా ఉండేవని పర్షియన్ రాయబారి అబ్దుల్ రజాక్ వంటి విదేశీ యాత్రికులు తమ రచనల్లో చెప్పారు. విజయనగరరాజుల సంప్రదాయాన్ని కొనసాగిస్తూ క్రీ. శ. 1610లో రాజా వొడయార్ శ్రీ రంగ పట్నంలో మైసూరు దసరా ఉత్సవాలను ప్రారంభించారు. ప్రాచీనకాలం నాటి ఆ రాజసం నేటికీ చాముండేశ్వరీదేవి ఊరేగింపులో మనకు కనువిందు కలిగిస్తోంది.

### కృతయుగంలో...

కృతయుగం(సత్య యుగం), త్రేతాయుగం, ద్వాపర యుగాలు గడచి, నేటి కలియుగంలో దసరా మహోత్సవాలు వైభవోపేతంగా జరుగుతున్నాయి. మన దేశంలోనూ, ప్రపంచంలోని పలు దేశాల్లోనూ కన్నుల పండుగగా జరగడం మనం చూస్తున్నాం. కృతయుగంలో మహిషాసురుడనే మహారాక్షసుడు తన ఘోర తపోఫలంగా బ్రహ్మదేవుడు తనకిచ్చిన వరాలతో మదమెక్కి దేవతల్ని, మునులను పీడించేవాడు. అతడిని అంతం చేయడానికి బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు, ముక్కోటి దేవతల శక్తులన్నీ ఏకమై, ఒకే ఒక మహాశక్తి దుర్గగా అవతరించింది. ఆ అమ్మవారే ఆశ్వీయు జశుద్ధ పాడ్యమినుండి తొమ్మిది రాత్రులు మహిషాసురుడితో భీకరమైన యుద్ధం చేసి, ఆశ్వీయుజ శుద్ధ దశమి నాటి ఉదయం మహిషాసురుడిని వధించి ముల్లోకాలకు శాంతిని చేకూర్చింది. విజయాన్ని తెచ్చిన పదవరోజున పండగ చేసుకోవడం కృతయుగం నుంచే ప్రారంభమైంది.

### త్రేతాయుగంలో...

త్రేతాయుగంలో శ్రీరామచంద్రుడు మహాపరాక్రమవంతుడైన రావణాసురుడిని సంహరించడానికి సంకల్పిం చాడు. లంకానగరంలో ఉన్న సీతాదేవి ని రక్షించడానికి శ్రీరాముడు లక్ష్మణ సమేతంగా వానర సైన్యంతో కలిసి వెళ్లి, రావణాసురుడిపై యుద్ధాన్ని ప్రకటించాడు. లంకపై దాడిచేయడానికి ముందుగా శ్రీరాముడు దేవీ నవరాత్రులు దీక్షను ఆచరించి దుర్గాదేవి అనుగ్రహాన్ని పొందా డని పురాణాలు చెబుతాయి. ఆ యుగంలో శ్రీరాముడు రావణాసురుని సంహరించి విజయాన్ని సాధించింది విజయదశమి నాడేనని రామాయణం చెబుతోంది. అందుకే ఈ రోజును చెడుపై మంచి సాధించిన



విజయానికి గుర్తుగా ఉత్తరభారత దేశం లో 'రామలీలా 'ఉత్సవాలను అనందోత్సాహాలతో నిర్వహించి, రావణాసురుని దిష్టి బొమ్మ'లను దహనం చేస్తారు. ద్వాపర యుగంలో... ద్వాపరయుగంలో పాండవులు తమ 12 ఏళ్ళ వనవాసం, ఒక ఏడాది అజ్ఞాతవాసం ముగించుకొని శమీ వృక్షం (జమ్మిచెట్టు) పైన దాచివుంచిన తమ ఆయుధాలను తిరిగి తీసుకొన్న రోజు కూడా విజయదశమే. ఆయుధాలను ధరించి వారు విజయాన్ని సాధించారు. దసరానాడు శమీపూజ, ఆయుధపూజ ఆచారం అప్పటి నుంచీ స్థిరపడింది. మహాభారత ఘట్టం ప్రకారం దసరా పండగల్లో అలా ఆయుధ పూజ, జమ్మిచెట్టుకు ప్రదక్షిణ అంతర్భాగమయ్యాయి.

### బౌద్ధులకు...

విజయ దశమి బౌద్ధులకు అత్యంత పవిత్రమైన రోజు. దీనిని ఆ మతస్తులు 'అశోక విజయ దశమి' గా పాటిస్తారు. కళింగయుద్ధంలో జరిగిన రక్తపాతాన్ని కళ్లారా చూసిన మౌర్య చక్రవర్తి అశోకుడు ఆ తరువాత జీవితంలో శాంతిమార్గాన్ని ఎంచుకొని విజయదశమి పర్వదినంనాడే బౌద్ధమతాన్ని స్వీకరించాడు. అది చరిత్ర. దేశంలోని అన్ని ప్రాంతాల్లో, ముఖ్యంగా మహారాష్ట్రలో నివసించే బౌద్ధమతస్తులు ఈ రోజును 'ధమ్మ చక్ర ప్రవర్తన్ దివస్'గా లేదా 'అశోక విజయ దశమి'గా ఉత్సవం చేసుకుంటారు. పెద్ద ఎత్తున ప్రదర్శనలు నిర్వహిస్తారు. ప్రార్థనలు చేస్తారు.

### సిక్కులకు...

సిక్కుల పదవ గురువైన గురు గోవింద్ సింగ్ జీ దసరా పండుగకు గల 'చెడుపై మంచి సాధించిన విజయ' మనే భావనను గౌరవించారు. జలూమ్ (అన్యాయం)పై పోరాడటానికి ఆయన దసరా పర్వదినాన్ని అందరికీ శక్తినీ, ధైర్యాన్ని ప్రదర్శించే రోజుగా ఎంచుకున్నారు.

### జైనులు కూడా...

జైన రామాయణం ప్రకారం 'జైన పద్మపురాణం'లో శ్రీరామచంద్రమూర్తిని ఎనిమిదవ బలదేవుడిగా కీర్తిస్తూ, ఆయన రావణుడిపై సాధించిన విజయాన్ని సాధించిన రోజుగా విజయోత్సవం జరుపుకుంటారు. జైనులు ఈ పర్వదినం నాడు శాంతినీ, అహింసను ప్రబోధిస్తూ ప్రత్యేక పూజలు, అర్చనలు చేస్తారు. ముస్లింలు, క్రైస్తవులు ఈ పండుగను మత పరంగా జరుపుకోకపోయినా, భారతదేశంలో శతాబ్దాలుగా వున్న సహజీవన సంస్కృతి దృష్ట్యా, ఈ మహోత్సవాల్లో భాగస్వాములౌతారు. ఉత్తర భారత దేశంలో 'రామ లీల' నాటకాలకోసం ముస్లిం కళాకారులు రావణుడి కుష్బోమ్మలను తయారు చేయడం, నాటకాలలో పాత్ర లు వేయడం తరతరాలుగా కొనసాగుతోంది.

### మైసూరులో అందరికీ...

అంతర్జాతీయ ఖ్యాతిని ఆర్జించిన మైసూర్ దసరా మహోత్సవాలను, హిమాచల్ ప్రదేశ్‌కు చెందిన 'కులు' దసరా ఉత్సవాలను ఒక మతపరమైన పండగలాగా కుండా, రాష్ట్రసాంస్కృతిక ఉత్సవాలు(స్టేట్ ఫెస్టివల్)గా నిర్వహిస్తున్నారు. వీటిలో అన్నిమతాల ప్రజలు ఊరేగింపులు చూస్తూ, ఉత్సవ ప్రదర్శనలలో పాల్గొంటూ ఆనందిస్తారు. వివిధ దేశాల్లో ఈ పండుగను అనేకరీతుల్లో జరుపుకొంటున్నారు. ఇండోనేషియాలోని బాలి, జావా ద్వీపాల్లో దసరా పండగ సంస్కృతి సర్వత్రా కనిపిస్తుంది. విజయదశమి రోజుల్లో రామాయణ గాథనుప్రతిబింబించే అద్భుతమైన షాడో పప్పెట్రీ (తోలు బొమ్మ లాటలు), సాంప్రదాయ రామాయణ నృత్యనాటకాలను ప్రదర్శిస్తారు. కరేబియన్ దేశాలని పిలవబడే ట్రినిడాడ్, గయానా, సరినామ్ దేశాల్లో శతాబ్దాల క్రితమే స్థిరపడిన హిందూ సంతతి వారు దసరా సంస్కృతిని కాపాడుకుంటూ వైభవంగా జరుపుకుంటున్నారు. ఉత్తర భారతదేశాన్ని పోలి ఉండేలా వీరు బహిరంగ ప్రదేశాల్లో 'రామ్ లీలా' నాటకాలను ప్రదర్శిస్తారు. పండగ చివరి రోజున భారీ ఎత్తున రావణాసురుని 'కుష్బో బొమ్మను' తయారు చేసి దహనం చేస్తారు. ఇండోనేషియాలో ఒక తెల్లటి వస్త్రం వెనుక లైట్ వేసి, ఆ కాంతిలో తోలు బొమ్మల నీడలు తెరపై కనిపించేలా ప్రదర్శిస్తారు. ఈ ప్రదర్శనను నిర్వహించే కళాకారుడిని దలాంగ్ అంటారు. అతనొక్కడే వందలాది పాత్రలకు వేర్వేరు గొంతులతో హాస్యభరితంగా డైలాగులు చెబుతూ కథను రక్తి కట్టిస్తాడు. ఈ రామాయణ ప్రదర్శన జరుగుతున్నంతసేపూ వెనుక నుంచి 'గమేలాన్' అనే ఇండో నేషియా సంప్రదాయ సంగీతవాద్యబందం ఉద్వేగంతో సంగీతాన్ని వినిపిస్తూ వుంటుంది.శ్రీరాముని జననం, సీతాపహరణం, హనుమంతుని లంకా దహనం, రావణ సంహారం వంటి రామాయణ కీలక ఘట్టాలను ఇండోనేషియా స్థానిక సంస్కృతి, హాస్యపాత్రలతో రాత్రంతా (సెమార్, గారాంగ్ మొ. నవి.) మిళితం చేసి ప్రదర్శిస్తారు.

# శరత్తాపం

శరదృతువు మనుషులకు సుఖప్రదమైన రుతువు. శరదృతువులో వాతావరణం సమశీతలంగా ఉంటుంది. నీలాకాశం మబ్బులు లేకుండా నిర్మలంగా ఉంటుంది. నదీ తటాకాది జలాశయాలలోని నీరు స్వచ్ఛంగా ఉంటుంది. వాతావరణం ప్రశాంతంగా ఉంటుంది. శరదృతువులో జరుపుకోవడం వల్లనే దసరా నవరాత్రులను శరన్నవరాత్రు లని కూడా అంటారు. శరదృతువు తొలిపంటల కోతల కాలం. పంటలు చేతికి అందివచ్చే కాలంలో పండుగలు జరుపుకోవడం మన అనాది సంస్కృతి. పూర్వ పురాణేతిహాస ప్రబంధాది కావ్యాలు దాదాపు ఇవే లక్షణాలను వర్ణించాయి. శరదృతువులోనే దసరా నవరాత్రులు, దీపావళి వంటి పండుగలు, వేడుకలు వస్తాయి. నడుము వంపుల నొయ్యారి నడకలలర/ నూత్నవస్త్రాల నవరాత్రి నోము వేళ/ గలసి పేరంటమున కేగు కాంతలట్లు/ నదులు ప్రవహించె గజగమనంబు తోడ' -- అని శరదృతువులోని నదులను పేరంటాలకు గజగమనంతో బయలుదేరే వొయ్యారి పడతులతో పోలుస్తూ 'ఋతుగానము' చేశారు ఎ.కృష్ణమాచార్య. అలాగని ఈ గానం నదీగమన గమకాలతోనే ఆగిపోలేదు. 'తెల్లచీరెగట్టి తెలివెల్లులను గట్టి/ సితకముదము దాల్చు ఋతులతాంగి/ దైవతంబు పాడె దైవత్యకాంతుల/ సృష్టియెల్ల ముదము జెందుచుండ' అంటూ శరత్కాల ప్రకృతి వైభవాన్ని వర్ణిస్తారు. 'నిర్మలాకాశంపు నీలాటిరేవులో/ పండువెన్నెల నీట పిండి ఆరేసిన/ తెలిమబ్బు వలువలు తేలిపోతున్నాయి/ చిగురు గుబురుల దూరి చిరుగాలి బాలికలు/ రేరాణి పూలపై పారాణి రాచుకొని/ చిక్కని నెత్తావి పుక్కిలిస్తున్నాయి'-- ఇది శేషేంద్ర శరద్వర్ణన. నిజానికి ప్రకృతి సక్రమంగా ఉంటే, శరదృతువు మనుషులకు ఎంతటి ఆహ్లాద ప్రదమైన రుతువు! కాని, కాలం కలసిరానప్పుడు, కానికాలం దాపురించినప్పుడు ప్రకృతి గతి తప్పుతుంది. ప్రకృతి గతి తప్పడాన్నే వరాహ మిహిరుడు 'ఉత్పాతం' అన్నాడు. 'నరాణామపచారేణ కించిద్ దైవాత్ప పీడ్యతే/ తస్మాత్ ఉత్పాత రూపేణ ప్రకృతిర్దర్శయేత్ భయమ్' అని తన 'బృహత్సంహిత'లో ఉత్పాతాలకు కారణాలను చెప్పాడు. మనుషులు తప్పుడు పనులు చేయడం వల్ల; ప్రకృతిని నాశనం చేసే పనులు తలపెట్టడం వల్ల; మనుషులను హెచ్చరించడానికి ప్రకృతి ఉత్పాతాల రూపంలో భయాన్ని సృష్టిస్తుందట! ప్రకృతి గతి తప్పినప్పుడు కనిపించే సూచనలను కూడా వరాహమిహిరుడు చెప్పాడు. 'ఋతూనాం చ విపర్యాస్యః పుష్పపత్రఫలాదిషు/ అకాలే జాయతే యచ్చ తద్విద్యాద్ భయ లక్షణమ్'-- అంటే, వృక్షజాతులు అకాలంలోచిగురించడం, పూలు పూయడం, పండ్లు కాయడం వంటివి సంభవిస్తే, ప్రకృతి గతి తప్పుతున్నట్లు సూచనగా పరిగణించాలి. ఇలాంటి పరిణామాలు భావి ఉత్పాతాలకు సంకేతాలు. ప్రకృతి గతి తప్పినప్పుడు 'వైగుణ్యముపపన్నానాం



దేశకాలానిలానలమ్/ ఋతూనాం చ విపర్యాసం జనపదోధ్వంసనముపచ్యతే' అని చెప్పాడు చరకుడు. భూమి, కాలం, గాలి, ఉష్ణం వంటి ప్రకృతి అంశాలు తమ సహజ గుణాలను కోల్పోయి వికృతి చెందినప్పుడు, రుతువులు క్రమం తప్పినప్పుడు ఆ ప్రాంతంలో నివసిస్తున్న జనాలు వ్యాధులు, విపత్తులతో పెద్దసంఖ్యలో నశిస్తారట! ఈ ఏడాది ప్రకృతి గతి తప్పింది. 'సూపర్ ఎల్ నినో' దెబ్బకు శరదృతువు మనుషులకు ఆహ్లాదభరితంగా కాకుండా, అసౌకర్యభరితంగా మారింది. ఆశ్వయుజం మొదలైనా, ఉక్కపోతలు తప్పడం లేదు. గడచిన నూటపాతికేళ్లలో ఇదే అత్యంత వేడిగా ఉన్న అక్టోబర్ నెలగా వాతావరణ శాఖ చెబుతోంది. ప్రకృతి గతి తప్పడంలో పాలకుల పాత్ర కూడా ఉంటుందని చెబుతోంది మహాభారతం. 'కాలోవా కారణం రాజ్ఞో రాజా వా కాలకారణమ్/ ఇతి తే సంశయో మా భూద్రాజా కాలస్య కారణమ్'-- ఇది శాంతిపర్వంలోని శ్లోకం. 'కాలం రాజును నడిపిస్తుందా? రాజే కాలాన్ని నడిపిస్తాడా? అనే సంశయం వద్దు. రాజు ప్రవర్తనను బట్టే ప్రకృతి అనుకూలించడం గాని, ప్రతికూలించడం గాని జరుగుతుందని భీష్ముడు ధర్మరాజుకు చెప్పాడు. ఆ లెక్కన ఇప్పుడీ 'సూపర్ ఎల్ నినో' వల్ల ప్రస్తుతం ఎదురవుతున్న శరత్తాపానికి కారణాలేమిటో, ఇందులో పాలకుల పాత్ర ఎంతటిదో ప్రత్యేకించి చెప్పాల్సిన పని లేదు.

# ట్రంప్‌కు 'శాంతి'నిచ్చి.. ప్రతిపక్షంలో మచాడో కలకలం!

కారాకాస్: వెనిజువెలా ప్రతిపక్ష కూటమి ఆదివారం నాడు నోబెల్ శాంతి బహుమతి గ్రహీత మరియా కొరీనా మచాడోను తమ నాయకురాలిగా ధ్రువీకరించింది. దీనితో ఆమెను తిరిగి స్వదేశానికి రానివ్వాలని దేశ తాత్కాలిక అధికారులపై ఒత్తిడి పెరగడంలో పాటు దేశంలో కొత్త రాజకీయం మొదలైంది. గత జనవరిలో మాజీ అధ్యక్షుడు నికోలస్ మదురోను అమెరికా సైన్యం నిర్బంధించిన తర్వాత, తాత్కాలిక ప్రభుత్వంతో ప్రతిపక్షంలోని ఒక వర్గం రాజకీయ మార్పుపై చర్చలు జరుపుతున్న తరుణంలో ఈ నిర్ణయం తీసుకుంది. కారకాస్‌లో జరిగిన సమావేశం ముగింపులో సమర్పించిన తుది పత్రం ప్రకారం, ప్రతిపక్షానికి చెందిన 'యునిటరీ డెమోక్రటిక్ ప్లాట్‌ఫామ్' (పీయూడీ) సభ్యులు మరియా కొరీనా మచాడో నాయకత్వాన్ని గుర్తించడానికి, సమర్థించడానికి అంగీకరించారు. మచాడో ప్రస్తుతం పనామాలో నివసిస్తున్నారు. ఈ సమావేశంలో, ఈ కూటమి వెనిజులాలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించే లక్ష్యంతో 14 ప్రతిపాదనలను సమర్పించింది. ఇందులో సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు సంబంధించిన రోడ్‌మ్యాప్ కూడా ఉంది. అయితే, పోలింగ్ తేదీని మాత్రం ప్రకటించలేదు. రాజకీయ ఖైదీలందరినీ బేషరతుగా విడుదల చేయాలని, రాజకీయ అణచివేతను అంతం చేయాలని, ప్రవాసంలో ఉన్నవారు తిరిగి స్వదేశానికి వచ్చే హక్కును కల్పించాలని కూటమి డిమాండ్ చేసింది. అలాగే రాజకీయ పార్టీలకు పూర్తి స్వేచ్ఛ కల్పించాలని, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులపై ఉన్న ఆంక్షలను తొలగించాలని, రాజకీయ సంస్థలను లక్ష్యంగా చేసుకుని చేపట్టిన పరిపాలనాపరమైన చర్యలను ముగించాలని కోరింది. ఈ ప్రతిపాదనలలో మానవ హక్కుల పరిరక్షణ మరియు స్వేచ్ఛాయుత, పోటీతత్వ ఎన్నికల ద్వారా ప్రజాస్వామ్యానికి శాంతియుత మార్పును నిర్ధారించే చర్యలు ఉన్నాయి. వచ్చే ఏడాది ఎన్నికలు జరగాలని మచాడో పార్టీ 'వెంటే వెనిజులా' ఒత్తిడి చేస్తోంది అధికారులు ఎన్నికల తేదీని ప్రకటించాలని కోరుతోంది. జనవరిలో మదురోను అమెరికా దళాలు పట్టుకుని విచారణ నిమిత్తం న్యూయార్క్‌కు తరలించాయి. ఆయన డిప్యూటీ అయిన డెల్సీ రోడ్రిగ్జ్ అధికారాన్ని చేపట్టి, ప్రస్తుతం వాషింగ్టన్ ఒత్తిడి మధ్య తాత్కాలిక ప్రభుత్వానికి నాయకత్వం



వహిస్తున్నారు.

### తన నోబెల్ పతకాన్ని ట్రంప్‌కు ఇచ్చి..

మచాడో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నుంచి కూడా మద్దతు కోరారు. జనవరి 2026లో వైట్ హౌస్‌లో జరిగిన సమావేశంలో, ఆమె తన నోబెల్ శాంతి బహుమతికి సంబంధించిన అసలైన బంగారు పతకాన్ని ట్రంప్‌కు అందించారు. వెనిజులా నాయకత్వంపై ఆయన ప్రభుత్వం తెచ్చిన ఒత్తిడికి గుర్తింపుగా ఈ సంజ్ఞను ఆమె అభివర్ణించారు. అయితే నోబెల్ పురస్కార గౌరవం అధికారికంగా మచాడో పేరిటే ఉంది. నోబెల్ శాంతి బహుమతిని స్వీకరించేందుకు 2025లో వెనిజులా విడిచిపెట్టినప్పటి నుంచి మచాడో ప్రవాసంలోనే ఉంటున్నారు. ఆమె పార్టీ కథనం ప్రకారం, ఆమె తిరిగి వచ్చేందుకు కనీసం ఏడు సార్లు ప్రయత్నించినప్పటికీ వెనిజులా అధికారులు ఆమెను అడ్డుకున్నారు.

### కారకాస్‌లో తాత్కాలిక ప్రభుత్వం..

ప్రతిపక్షంలోని ఒక వర్గం అమెరికా మద్దతుతో మూడో విడత చర్చలు జరుపుతున్న సమయంలో ప్రతిపక్ష కూటమి ఈ నిర్ణయం తీసుకుంది. ఈ చర్చలలో పాల్గొనేందుకు మచాడోకు ఆహ్వానం అందలేదు. అయినప్పటికీ తాను ఈ ప్రక్రియకు ఆటంకం కలిగించబోనని ఆమె చెప్పారు. ఈ తాజా ఒప్పందం దేశ రాజకీయ మార్పుపై వెనిజులా ప్రతిపక్షంలో ఉన్న విభేదాలను ఎత్తిచూపుతోంది. ఒకవైపు మచాడో వర్గం ఎన్నికల కోసం ఒత్తిడి తెస్తుండగా, మరొక వర్గం తాత్కాలిక అధికారులతో చర్చలను కొనసాగిస్తోంది.

RNI : APTEL/25/A0108
మహి న్యూస్
www.mahinewsindia.com
epaper: https://epaper.mahinewsindia.com
తెలుగు దినపత్రిక
అనంతపురం జిల్లా - శ్రీ సత్యసాయి జిల్లా
మంగళవారం - 20 - అక్టోబర్ - 2026

# పల్నాడు జిల్లాలో ఎన్నికల ఖర్చులపై ప్రత్యేక నిఘా

### నగదు, మద్యం, ఇతర వస్తువుల పంపిణీని అరికట్టాలి
### పోలీస్, ఎక్సైజ్, ఆదాయపు పన్ను శాఖలు సమన్వయంతో పనిచేయాలి
### ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలి




పల్నాడు, అక్టోబర్ 19: (మహి న్యూస్): 2026లో జరగనున్న రెండో సాధారణ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పల్నాడు జిల్లాలో ఎన్నికల ఖర్చుల పర్యవేక్షణకు చేపట్టాల్సిన చర్యలపై ఎన్నికల వ్యయ పరిశీలకురాలు ఎస్. భరణి, ఐఎఫ్ఎస్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఆడిట్ అధికారి, ఎన్నికల వ్యయాల నోడల్ అధికారి కె. పద్మజతో పాటు పోలీస్, ఎక్సైజ్, ఆదాయపు పన్ను శాఖల నోడల్ అధికారులు పాల్గొన్నారు. ఎన్నికల సమయంలో ఓటర్లకు అక్రమంగా నగదు, మద్యం, ఇతర వస్తువులు పంపిణీ చేయకుండా కట్టడి చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎస్. భరణి సూచించారు. అక్రమాలను అరికట్టేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, నిఘాను మరింత పెంచాలని ఆదేశించారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన వారిపై వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. ఎన్నికల్లో అక్రమాలను అరికట్టేందుకు అన్ని శాఖలు సమష్టిగా పనిచేసి, ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా జరిగేలా బాధ్యతలు నిర్వర్తించాలని సూచించారు.




# పీవోలు, ఏపీవోలకు ఈ నెల 21న శిక్షణ

### రెండు విడతలుగా శిక్షణ.. హాజరు తప్పనిసరి




మదనపల్లె, అక్టోబర్ 19 (మహి న్యూస్): మండల స్థాయిలో ప్రొసీడింగ్ ఆఫీసర్లు (పీవోలు), అసిస్టెంట్ ప్రొసీడింగ్ ఆఫీసర్లకు (ఏపీవోలు) ఈ నెల 21వ తేదీన ఎన్నికల నిర్వహణపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా శిక్షణా కార్యక్రమ నోడల్ అధికారులు మాధవకృష్ణారెడ్డి, ప్రత్యేక ఉప కలెక్టర్, డాక్టర్ కె. సుబ్రహ్మణ్యం, జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇప్పటికే సంబంధిత అధికారులకు శిక్షణకు సంబంధించిన ఉత్తర్వులు జారీ చేసినట్లు వెల్లడించారు. పీవోలు, ఏపీవోలుగా నియామక ఉత్తర్వులు అందుకున్న ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన మండలాల్లోని శిక్షణా కేంద్రాలకు తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు. శిక్షణ కార్యక్రమాలు రెండు విడతలుగా నిర్వహించనున్నారు. మొదటి విడత ఉదయం 9 గంటలకు, రెండో విడత మధ్యాహ్నం 1 గంటకు ప్రారంభమవుతుందని అధికారులు తెలిపారు. సంబంధిత అధికారులు తమకు కేటాయించిన సమయానికి మండల కేంద్రాల్లోని శిక్షణా కేంద్రాలకు చేరుకుని, శిక్షణలో పాల్గొనాలని నోడల్ అధికారులు సూచించారు. ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఈ శిక్షణ ఎంతో కీలకమని పేర్కొన్నారు.



# జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు



కడప, మహి న్యూస్ అక్టోబర్ 19 : చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే పండుగే.. విజయదశమి అని, ఈ పండుగ జిల్లా ప్రజలందరికీ విజయాలు చేకూర్చాలని ఆకాంక్షిస్తూ.. జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. దుష్ట శక్తుల మీద దైవశక్తి సాధించిన విజయానికి నిదర్శనంగా జరుపుకునే ఈ విజయదశమి పండుగ.. అందరికీ మంచి చేకూర్చాలని.. సకాలంలో మంచి వర్షాలు కురిసి.. జిల్లాలో పంటలు సమృద్ధిగా పండాలని, అన్ని రంగాల్లో జిల్లా అభివృద్ధి పథంలో నడవాలని, శాంతి, సౌభాగ్యాలు, సుఖ సంతోషాలతో ప్రజల జీవితాల్లో వెలుగులు నిండాలని వారు ఆకాంక్షించారు.

# మైదుకూరు మున్సిపాలిటీ ఎన్నికలు నిలిపివేత..!

### నామినేషన్ పత్రాలు చినిగిపోవడంపై
### రాష్ట్ర ఎన్నికల కమిషన్ కీలక నిర్ణయం




అమరావతి, మహి న్యూస్ అక్టోబర్ 19: మైదుకూరు మున్సిపాలిటీలోని కొన్ని వార్డుల్లో నామినేషన్ పత్రాలు చినిగిపోవడం, నామినేషన్ కేంద్రాల వద్ద ఘర్షణలు చోటుచేసుకోవడాన్ని తీవ్రంగా పరిగణించి ఎన్నికల ప్రక్రియను నిలిపివేసినట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేతా తెలిపారు. ఈ ఘటనలపై జిల్లా కలెక్టర్ నుంచి నివేదిక అందిందని, దాని ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. కడప జిల్లాతో పాటు ఇతర జిల్లాల్లోని నామినేషన్ కేంద్రాల వద్ద చోటుచేసుకున్న ఘటనలపై సంబంధిత జిల్లా కలెక్టర్ల నుంచి నివేదికలు తెప్పించుకుని, వాటి ఆధారంగా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు కమిషనర్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, సజావుగా జరిగేలా తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు, పోలీసు అధికారులతో వీడియో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. రానున్న జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలతో పాటు పంచాయతీ ఎన్నికల్లో నామినేషన్ల స్వీకరణ సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించినట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేతా స్పష్టం చేశారు.

# అనంతపురంలో మేయర్ పదవికి 29 నామినేషన్లు

### 62 డివిజన్లకు 460 నామినేషన్ల పరిశీలన పూర్తి
### మేయర్ పదవికి 13 మంది స్వతంత్ర అభ్యర్థుల నామినేషన్లు
### డివిజన్ల వారీగా టీడీపీ నుంచి 202, వైసీపీ నుంచి 173 నామినేషన్లు

అనంతపురం, అక్టోబర్ 19: (మహి న్యూస్): అనంతపురం నగరపాలక సంస్థ పరిధిలో రెండో సాధారణ మున్సిపల్ ఎన్నికలు--2026కు సంబంధించి మేయర్ పదవికి దాఖలైన 29 నామినేషన్లు, 62 డివిజన్లకు దాఖలైన 460 నామినేషన్ల పరిశీలన ప్రక్రియ పూర్తయింది. అక్టోబర్ 16 నుంచి 18 వరకు నామినేషన్ల స్వీకరణ చేపట్టగా, అనంతరం నామినేషన్ల పరిశీలన నిర్వహించారు.

**మేయర్ పదవికి పార్టీల వారీగా నామినేషన్ల వివరాలు**



బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) -- 1
భారతీయ జనతా పార్టీ (బీజేపీ) -- 4
కాంగ్రెస్ -- 3
తెలుగుదేశం పార్టీ (టీడీపీ) -- 1
వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) -- 3
ఇతర పార్టీలు -- 4 (నవతరం పార్టీ -- 3, ఆమ్ ఆద్మీ పార్టీ -- 1)
స్వతంత్రులు -- 13
మొత్తం 29 నామినేషన్లు దాఖలయ్యాయి.

62 డివిజన్లకు పార్టీల వారీగా నామినేషన్లు
బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) -- 2



భారతీయ జనతా పార్టీ (బీజేపీ) -- 14
భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) -- 3
భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) (సీపీఎం) -- 5
కాంగ్రెస్ -- 3
తెలుగుదేశం పార్టీ (టీడీపీ) -- 202
వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) -- 173
జనసేన పార్టీ -- 26
స్వతంత్రులు -- 32

నగరపాలక సంస్థ కమిషనర్ జస్వంత్ రావు నామినేషన్ల పరిశీలన పూర్తయినట్లు వెల్లడించారు. అనంతపురం జిల్లా స్థానిక సంస్థల జనరల్ అబ్జర్వర్ బి. స్మరణ్ రాజ్, ఐఏఎస్ పరిశీలన ప్రక్రియను పర్యవేక్షించారు.

# గుంటూరు కార్పొరేటర్ స్థానాలకు 851 నామినేషన్లు అర్హం

### మొత్తం 868 నామినేషన్లలో 17 తిరస్కరణ
### సోమవారం ముగిసిన నామినేషన్ల పరిశీలన
### ఈ నెల 21న ఉపసంహరణ అనంతరం తుది జాబితా ప్రకటన

గుంటూరు, అక్టోబర్ 19: (మహి న్యూస్): గుంటూరు నగరపాలక సంస్థ ఎన్నికల్లో కార్పొరేటర్ స్థానాలకు దాఖలైన 868 నామినేషన్లలో పరిశీలన అనంతరం 851 నామినేషన్లు అర్హత పొందగా, 17 తిరస్కరణకు గురయ్యాయి. సోమవారం నామినేషన్ల పరిశీలన ప్రక్రియ ముగిసినట్లు నగర కమిషనర్, అదనపు ఎన్నికల అధికారి కె. మయూర్ అశోక్ తెలిపారు.

**పార్టీల వారీగా అర్హత పొందిన నామినేషన్ల వివరాలు:**




తెలుగుదేశం పార్టీ -- 310
వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ -- 219
జనసేన పార్టీ -- 139
స్వతంత్ర అభ్యర్థులు -- 95
బీజేపీ -- 41
కాంగ్రెస్ -- 28
సీపీఐ -- 9
బీఎస్పీ -- 6
సీపీఎం -- 3
భారత చైతన్య యువజన పార్టీ -- 1

రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం మున్సిపల్ ఎన్నికలు--2026లో భాగంగా నామినేషన్ల పరిశీలన పూర్తయిందని కమిషనర్ తెలిపారు. ఈ నెల 21న నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ అనంతరం పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితాను ప్రచురించనున్నట్లు వెల్లడించారు.

# గుంటూరు మేయర్ స్థానానికి 19 నామినేషన్లు అర్హం

### మొత్తం 20 నామినేషన్లలో ఒకటి తిరస్కరణ
### అర్హత పొందిన వాటిలో స్వతంత్ర అభ్యర్థులవి 4

ఈ నెల 21న ఉపసంహరణ అనంతరం తుది జాబితా ప్రకటన

గుంటూరు, అక్టోబర్ 19: (మహి న్యూస్): గుంటూరు నగరపాలక సంస్థ మేయర్ పదవికి దాఖలైన 20 నామినేషన్లలో సోమవారం పరిశీలన అనంతరం 19 అర్హత పొందగా, ఒక నామినేషన్ తిరస్కరణకు గురైంది. ఈ వివరాలను నగర కమిషనర్, అదనపు ఎన్నికల అధికారి కె. మయూర్ అశోక్ వెల్లడించారు.

**అర్హత పొందిన నామినేషన్ల వివరాలు:**

తెలుగుదేశం పార్టీ -- 3
వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ -- 3
కాంగ్రెస్ -- 3




స్వతంత్ర అభ్యర్థులు -- 4
బీఎస్పీ -- 1
నవరంగ్ కాంగ్రెస్ -- 1
నవతరం పార్టీ -- 1
రీఫామ్ పార్టీ ఆఫ్ ఇండియా -- 1
నవోదయం పార్టీ -- 1
అమరావతి పార్టీ -- 1

రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం మున్సిపల్ ఎన్నికలు--2026లో నామినేషన్ల పరిశీలన ప్రక్రియ పూర్తయిందని కమిషనర్ తెలిపారు. ఎన్నికల నిబంధనలు--2005 ప్రకారం అర్హత పొందిన నామినేషన్ల జాబితాను రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో ప్రచురించినట్లు పేర్కొన్నారు. ఈ నెల 21న నామినేషన్ల ఉపసంహరణ అనంతరం పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితాను ప్రకటించనున్నట్లు వెల్లడించారు.

# ఒక్క ఎల్‌నినో.. రైతు జీవితాన్నే తలకిందులు చేసింది!

ఎల్‌నినో ప్రభావంతో వచ్చే కరువు రైతుల జీవితాలను ఛిన్నాభిన్నం చేస్తుంది. పెంచుకున్న పశువులన్నీ మృత్యువాత పడటం, నీరు లేక పంటలు పంటడకపోవడం వంటి అనేక దుర్భర పరిస్థితులు ఎదురవుతాయి. వాతావరణ మార్పుల సవాళ్ల మధ్య రైతులు ఎన్నో సవాళ్లను ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఎల్‌నినో కొందరి జీవితాన్ని ఎలా మార్చేస్తుందో, అయినప??పటికీ ఎలా నిలదొక్కుకోవాలో మధ్య అమెరికా దేశమైన హోండురాస్‌కు చెందిన ఓ మహిళా రైతు కథను తెలుసుకుంటే అర్థమవుతుంది. 2023లో ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడిన తీవ్ర కరవు వెయ్యికి పైగా పశువుల ప్రాణాలను బలిగొంది. ఒలాంచిటో పట్టణానికి చెందిన మహిళా రైతు మిలెక్సీ రోడ్రిగ్జ్ తన పశువులన్నింటినీ కోల్పోయారు. అయితే, బావి తవ్వకం, నీటిపారుదల సదుపాయాల కోసం రుణాలు తీసుకుని వ్యవసాయాన్ని తిరిగి ప్రారంభించిన ఆమె.. ఇప్పుడు పాలు, మిరపకాయలు, మొక్కజొన్న సాగుతో పాటు పందుల పెంపకం, తేనెటీగల పెంపకంపైనా దృష్టి సారించారు. పశువుల పెంపకంలో మహిళగా ఎదురైన శారీరక శ్రమతో పాటు సామాజిక వివక్షను కూడా రోడ్రిగ్జ్ ఎదుర్కొన్నారు. సొంత భూమి సంపాదించుకోవాలనే లక్ష్యంతో ఒకే ఒక్క ఆవుతో ప్రారంభించిన ఆమె ప్రయాణం.. 2023 కరువుతో తీవ్రంగా దెబ్బతింది. అయినప్పటికీ, ఆ అనుభవం ప్రకృతి విపత్తులను తట్టుకునే సామర్థ్యాన్ని పెంచుకోవాల్సిన అవసరాన్ని నేర్పిందని ఆమె పేర్కొన్నారు.



**233 ప్రాంతాలకు కరవు హెచ్చరికలు**

ప్రస్తుతం హోండురాస్‌లో పరిస్థితులు మరోసారి ఆందోళన కలిగిస్తున్నాయి. మొత్తం 298 మున్సిపాలిటీల్లో 233 ప్రాంతాలకు కరవు హెచ్చరికలు జారీ చేశారు. వీటిలో 100కు పైగా ప్రాంతాల్లో అత్యంత తీవ్రస్థాయి హెచ్చరికలు అమల్లో ఉన్నాయి. వర్షాల కొరతతో పంటలు దెబ్బతింటున్నాయి. పశువులకు తగినంత మేత, నీరు అందడం లేదు. ఈ కరవు వచ్చే ఏడాది కూడా కొనసాగవచ్చని అంచనాలున్నాయి. 2023 తర్వాత తన వ్యవసాయ క్షేత్రాన్ని మరింత పటిష్ఠంగా తీర్చిదిద్దుకోవడానికి రోడ్రిగ్జ్ రెండు రుణాలు తీసుకున్నారు. వాటితో బావి తవ్వించి, నీటిపారుదల వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారు. దీంతో ఎండాకాలానికి ముందే పశువుల మేతను పండించి నిల్వ చేసుకునే అవకాశం లభించింది. హీఫర్ ఇంటర్నేషనల్ సంస్థ కూడా పశువుల మేత అందించడంతో పాటు తేనెటీగల పెంపకానికి సహకరిస్తోంది. ఈ మార్పుల వల్ల తన పిల్లలను పెంచి, వారికి విద్య అందించగలిగానని ఆమె తెలిపారు. వ్యవసాయం పురుషులకే పరిమితమనే అభిప్రాయం తప్పని, మహిళలకూ సామర్థ్యం, పట్టుదల ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. అయితే, ఇలాంటి సహాయం అందరికీ అందుబాటులో లేదు. హోండురాస్‌లో ఇప్పటికే 18 లక్షల మంది తీవ్రస్థాయి ఆహార అభద్రతను ఎదుర్కొంటున్నారు. తాజా పంట నష్టాలు ఈ పరిస్థితిని మరింత దిగజార్చే ప్రమాదం ఉంది. మహిళా రైతులకు శిక్షణ, నీటిపారుదల సదుపాయాలు, కరవు ప్రణాళికలు, ప్రత్యామ్నాయ వ్యవసాయ మార్గాలపై మద్దతు అవసరమని రోడ్రిగ్జ్ అభిప్రాయపడ్డారు. విపత్తు సంభవించిన తర్వాత స్పందించడమే కాకుండా, ముందుగానే రైతులను సిద్ధం చేసే విధానాలను ప్రభుత్వాలు అమలు చేయాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావం కొనసాగుతున్న నేపథ్యంలో, రైతుల జీవనోపాధిని కాపాడటంలో దీర్ఘకాలిక ప్రణాళికలు, నీటి వనరుల అభివృద్ధి కీలకంగా మారనున్నాయి.



EDITOR and PUBLISHER and OWNED BY NEELI RAMASUBBAIAH, PUBLISHED AT.15-603/1, RAJU ROAD, KAMAL NAGAR, ANANTHAPURAMU, ANDHRA PRADESH - 515001.PRINTED AT VSAR PUBLICATIONS 91/4-31-3-1B, BALAJINAGAR, KURNOOL.. RNI NO : APTEL/26/A7631. Cell 90 59 58 58 98. Email : mahinewsindia@gmail.com, website : https//epaper.mahinewsindia.com

# మూడు రకాల ఎన్నికలకు ఒకే సిబ్బంది వినియోగం

**మున్సిపాలిటీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికలకు సిబ్బంది సిద్ధంగా ఉండాలి**

**ఎన్నికల విధులకు గైర్హాజరైతే క్రమశిక్షణా చర్యలు**

**గైర్హాజరైన ఉద్యోగులపై సస్పెన్షన్ చర్యలు**

**జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి సి.ఎం. సాయికాంత్ వర్మ**



గుంటూరు, అక్టోబర్ 19: (మహి న్యూస్): మున్సిపాలిటీలు, ఎంపీటీసీ, జడ్పీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికలకు అందుబాటులో ఉన్న సిబ్బందినే వినియోగించనున్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సి.ఎం. సాయికాంత్ వర్మ స్పష్టం చేశారు. సిబ్బంది మూడు రకాల ఎన్నికల విధులు నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ఎన్నికల విధులకు గైర్హాజరయ్యే ఉద్యోగులపై ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇప్పటికే ఎన్నికల విధులకు గైర్హాజరైన ఉద్యోగులను సస్పెండ్ చేసినట్లు వెల్లడించారు. సోమవారం ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడుతూ సున్నిత, అత్యంత సున్నిత పోలింగ్ కేంద్రాలపై స్పష్టమైన సమాచారం కలిగి ఉండాలని సూచించారు. పోలింగ్ సిబ్బందికి అవసరమైన శిక్షణ ఏర్పాటు చేయాలని, కౌంటింగ్ సిబ్బందికి నియామక ఉత్తర్వులు జారీ చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల రూట్లకు సంబంధించి పక్కాగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, రిసెప్షన్ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాలను రెవెన్యూ డివిజన్ కేంద్రాల్లో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. బ్యాలెట్ పెట్టెలపై పోలింగ్ కేంద్రాల వారీగా గుర్తింపు స్టిక్కర్లు అతికించాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తప్పనిసరిగా పాటించాలని, అనుమతుల కోసం సింగిల్ డెస్క్ విధానాన్ని ప్రారంభించాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పక్కాగా అమలు చేయాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో ఎక్కడైనా సమస్యలు ఎదురైతే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ కె. మయూర్ అశోక్, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.ఎస్.కె. ఖాజావలి, అదనపు ఎస్పీ జి.వి. రమణమూర్తి, ఆర్డీవో కె. శ్రీనివాసరావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి. జ్యోతి బసు, జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్, ఎం.టి.ఎం.సి కమిషనర్ అలీం భాషా, పొన్నూరు మున్సిపల్ కమిషనర్ రమేష్, ఎన్నికల నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# దీపావళి సామగ్రి విక్రయాల్లో భద్రతకు ప్రాధాన్యత

**టపాసుల విక్రయాలకు సురక్షిత ప్రాంతాలను గుర్తించాలి**

**అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు**

**కాలుష్యంలేని దీపావళి జరుపుకోవాలి**

**జిల్లా కలెక్టర్ సి.ఎం. సాయికాంత్ వర్మ**



గుంటూరు, అక్టోబర్ 19: (మహి న్యూస్): దీపావళి సామగ్రి విక్రయాల్లో భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని గుంటూరు జిల్లా కలెక్టర్ సి.ఎం. సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. దీపావళి టపాసుల విక్రయ దుకాణాల ఏర్పాటు, భద్రతా చర్యలపై సోమవారం కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ టపాసుల విక్రయాలకు అనువైన, సురక్షితమైన మైదానాలను గుర్తించాలని సూచించారు. గుంటూరు నగరంలో విక్రయ ప్రాంతాలను గుర్తించే బాధ్యతను నగరపాలక సంస్థ కమిషనర్‌కు అప్పగించారు. అనుమతించిన పరిమితికి మించి టపాసులను నిల్వ చేయరాదని స్పష్టం చేశారు. దుకాణాల ఏర్పాటులో జాగ్రత్తలు పాటించాలని, అగ్ని ప్రమాదాలు, పేలుడు ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దుకాణాల మధ్య తగిన దూరం ఉండేలా చూడాలని, ప్రజలు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు లేకుండా మార్గాలు ఏర్పాటు చేయాలని సూచించారు. దుకాణాల ఏర్పాటుకు అవసరమైన అనుమతులను ఒకే చోట పొందేలా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. కాలుష్యంలేని దీపావళి జరుపుకోవడానికి ప్రజలు సహకరించాలని కలెక్టర్ కోరారు. ఇప్పటికే నగరాల్లో కాలుష్యం అధికంగా ఉందని, దీపావళి సందర్భంగా టపాసుల వినియోగంతో వాయు, శబ్ద కాలుష్యం మరింత పెరిగే అవకాశం ఉందని తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి కాలుష్య నియంత్రణకు సహకరించాలని సూచించారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ టపాసులు నిల్వ చేసే భవనాలు, ప్రదేశాల్లో విద్యుత్ వైరింగ్ సురక్షితంగా ఉండేలా చూడాలని సూచించారు. అగ్ని ప్రమాదాలకు కారణమయ్యే పరిస్థితులు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ కె. మయూర్ అశోక్, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.ఎస్.కె. ఖాజావలి, అదనపు ఎస్పీ జి.వి. రమణమూర్తి, ఆర్డీవో కె. శ్రీనివాసరావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి. జ్యోతి బసు, జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్, ఎం.టి.ఎం.సి కమిషనర్ అలీం భాషా, పొన్నూరు మున్సిపల్ కమిషనర్ రమేష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 21న పోలీసు అమరవీరుల దినోత్సవం

**మంగళగిరి 6వ ఏపీఎస్పీ బెటాలియన్ మైదానంలో కార్యక్రమం**

**ఏర్పాట్లను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, ఎస్పీ వకుల్ జిందాల్**

**వైద్య శిబిరాలు, తాగునీరు, మరుగుదొడ్ల ఏర్పాటు చేయాలని సూచన**



గుంటూరు, అక్టోబర్ 19: (మహి న్యూస్): పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని ఈ నెల 21న నిర్వహించనున్నారు. మంగళగిరిలోని 6వ ఏపీఎస్పీ బెటాలియన్ మైదానంలో జరగనున్న ఈ కార్యక్రమానికి



అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, పోలీస్ సూపరింటెండెంట్ వకుల్ జిందాల్ సోమవారం కార్యక్రమ నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమానికి హాజరయ్యే అతిథులు, పోలీసు అమరవీరుల కుటుంబాలకు అవసరమైన వేదిక, కూర్చునే సదుపాయాలు కల్పించాలని సూచించారు. అలాగే వైద్య శిబిరాలు, తాగునీరు, మరుగుదొడ్ల సదుపాయాలు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరయ్యే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ పరిశీలనలో అదనపు ఎస్పీ ఏ.టి.వి. రవి కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మక్కెన పద్మావతి, పోలీసు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# దసరా పండుగ ధర్మ విజయానికి ప్రతీక

**జమ్మి చెట్టుకు ఆధ్యాత్మికంగానే కాకుండా ఔషధపరంగానూ ప్రత్యేక ప్రాధాన్యం**

**ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ ఆర్. శ్రీనివాస్**



రాజుపాలెం అక్టోబర్ 19 : (మహి న్యూస్): దసరా పండుగ భారతదేశంలో జరుపుకునే అత్యంత ముఖ్యమైన, పెద్ద పండుగలలో ఒకటి. దీనిని విజయదశమి అని కూడా పిలుస్తారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా ఈ పండుగను జరుపుకుంటారు.

### 1. పండుగ నేపథ్యం మరియు పురాణ గాథలు

దసరా పండుగను జరుపుకోవడానికి ముఖ్యంగా రెండు పురాణ గాథలు ఉన్నాయి:

మహిషాసుర మర్దనం: లోకాలను పీడిస్తున్న మహిషాసురుడు అనే రాక్షసుడిని దుర్గాదేవి తొమ్మిది రాత్రులు పోరాడి, పదో రోజున వధించింది. అందుకే ఈ పండుగను విజయదశమిగా జరుపుకుంటారు.

శ్రీరాముని విజయం: రాముడు లంకపై దండెత్తి, రావణాసురుడిని సంహరించి విజయం సాధించిన రోజు కూడా ఇదే.



### 2. నవరాత్రి వేడుకలు

ఆశ్వయుజ మాస శుక్ల పక్ష పాడ్యమి నుండి తొమ్మిది రోజుల పాటు శరన్నవరాత్రులు అత్యంత వైభవంగా జరుగుతాయి.

ఈ తొమ్మిది రోజులు దుర్గాదేవిని తొమ్మిది రకాల అవతారాలలో (బాలాత్రిపురసుందరి, గాయత్రి, లలిత, సరస్వతి, మహాలక్ష్మి, దుర్గ, మహిషాసురమర్దిని మొదలైనవి) పూజిస్తారు.

తొమ్మిదవ రోజున మహర్నవమి వేడుకలు, ఆయుధ పూజ మరియు వాహన పూజలు నిర్వహిస్తారు.

### 3. విజయదశమి (దసరా) జరుపుకునే విధానం

పదో రోజున దసరా పండుగను జరుపుకుంటారు.

శమీ పూజ (జమ్మి చెట్టు పూజ): దసరా రోజు సాయంత్రం జమ్మి చెట్టుకు పూజ చేయడం ఒక ముఖ్యమైన ఆచారం. పాండవులు తమ అజ్ఞాతవాస సమయంలో ఆయుధాలను జమ్మి చెట్టుపైనే దాచారని పురాణాలు చెబుతాయి.

పాలపిట్ట దర్శనం: దసరా రోజున పాలపిట్టను చూడటం చాలా శుభప్రదంగా భావిస్తారు.

రావణ దహనం: ఉత్తర భారతదేశంలో రావణాసురుడి పెద్ద పెద్ద విగ్రహాలను తయారు చేసి, వాటిని తగలబెట్టి దసరా సంబరాలు జరుపుకుంటారు.

### 4. ముగింపు

దసరా పండుగ కేవలం వినోదం కోసమే కాదు, సమాజంలో అధర్మం నశించి, ధర్మం నిలబడుతుందనే గొప్ప సందేశాన్ని ఇస్తుంది. కులమతాలకు అతీతంగా, అందరూ కలిసికట్టుగా జరుపుకునే ఈ పండుగ ప్రజలలో ఐక్యతను, సంతోషాన్ని నింపుతుంది .జమ్మి చెట్టు (శమీ వృక్షం-) ఆయుర్వేదంలో అద్భుతమైన ఔషధ గుణాలు కలిగిన మొక్కగా ప్రసిద్ధి చెందింది అని డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి తెలియపరుస్తున్నారు . దీనిలోని ఆకులు, బెరడు, పూలు, కాయలు వివిధ ఆరోగ్య సమస్యలకు ఔషధంగా ఉపయోగపడతాయి:

### ప్రధాన ఔషధ ప్రయోజనాలు:

చర్మ వ్యాధులు: జమ్మి ఆకుల పేస్ట్‌ను చర్మానికి రాస్తే దద్దుర్లు, దురదలు, మంట, పుండ్లు మరియు చర్మ అలెర్జీలు తగ్గుతాయి. కుష్టు వ్యాధి నివారణకు కూడా ఆకుల పసరును వాడతారు.

నోటి మరియు గొంతు సమస్యలు: జమ్మి చెట్టు బెరడును నీటిలో బాగా మరిగించి ఆ నీటితో పుక్కిలిస్తే గొంతు నొప్పి, దంతాల నొప్పి మరియు నోటి పూతలు త్వరగా తగ్గిపోతాయి.

శ్వాసకోశ వ్యాధులు: దగ్గు, ఆస్తమా (ఉబ్బసం), బ్రోన్కైటిస్ వంటి శ్వాస సంబంధిత సమస్యలకు జమ్మి ఆకులు మరియు పూలు మంచి ఉపశమనాన్ని ఇస్తాయి.

జీర్ణవ్యవస్థ ఆరోగ్యం: జమ్మి కాయలు పీచు పదార్థం సమృద్ధిగా కలిగి ఉంటాయి, ఇది మలబద్ధకాన్ని నివారిస్తుంది. విరేచనాలు అతిసారం మరియు కడుపులో గ్యాస్, అజీర్ణం వంటి సమస్యలకు ఆకుల కషాయం ఉపయోగపడుతుంది.

రక్తశుద్ధి ఒ మధుమేహం: జమ్మి ఆకులు రక్తాన్ని శుద్ధి చేయడంలో సహాయపడతాయి. రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచడంలో కూడా ఇవి తోడ్పడతాయని ఆయుర్వేదం చెబుతోంది.

అవాంఛిత రోమాలు: జమ్మి కాయలు లేదా ఆకుల పేస్ట్‌ను ముఖంపై అవాంఛిత రోమాలు ఉన్నచోట రాయడం ద్వారా వాటిని క్రమంగా నివారించవచ్చు.

వాయు శుద్ధి: ఇది గాలిలోని కాలుష్య కారకాలను పీల్చుకుని పరిసరాలను శుభ్రపరచడంలో సహాయపడుతుంది.

(గమనిక: ఏదైనా దీర్ఘకాలిక వ్యాధులకు లేదా ఔషధ అవసరాలకు దీనిని ఉపయోగించే ముందు ప్రభుత్వ ఆయుర్వేద నిపుణులను లేదా వైద్యులను సంప్రదించడం మంచిది అని డాక్టర్ ఆర్ శ్రీనివాస్ తెలియపరుస్తున్నారు).



డాక్టర్ ఆర్ శ్రీనివాస్
ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాధికారి

# ఎన్నికల నిర్వహణలో రాజకీయ పార్టీలు సహకరించాలి

**ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించాలి**

**ఎన్నికల ప్రవర్తన నియమావళిని తప్పనిసరిగా పాటించాలి**

**నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**

**జిల్లా సంయుక్త కలెక్టర్ సంజన శ్రీ హర్ష**





పల్నాడు, అక్టోబర్ 19: (మహి న్యూస్): జిల్లాలో జరగనున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు--2026ను పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు పూర్తి స్థాయిలో సహకరించాలని జిల్లా సంయుక్త కలెక్టర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి సంజన శ్రీ హర్ష పిలుపునిచ్చారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన నేపథ్యంలో స్థానిక రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల ప్రవర్తన నియమావళి, ఎన్నికల ప్రక్రియపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటి నుంచి జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లోకి వచ్చిందని తెలిపారు. ప్రచార సభలు, ర్యాలీలు నిర్వహించేందుకు ముందస్తు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆస్తులపై రాతలు రాయడం, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం నిషేధమని స్పష్టం చేశారు. ఓటర్లను ప్రలోభపెట్టేందుకు నగదు, మద్యం పంపిణీ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అభ్యర్థులు ఎన్నికల సంఘం నిర్దేశించిన వ్యయ పరిమితులకు లోబడి ఖర్చు చేయాలని తెలిపారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల షెడ్యూల్ వివరాలను వెల్లడిస్తూ అక్టోబర్ 19న రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్, అక్టోబర్ 21న రిటర్నింగ్ అధికారులు ఎన్నికల నోటీసులు జారీ చేస్తారని తెలిపారు. అక్టోబర్ 23 వరకు నామినేషన్ల స్వీకరణ, అక్టోబర్ 24న నామినేషన్ల పరిశీలన, అక్టోబర్ 25న తిరస్కరించిన నామినేషన్లపై అప్పీళ్ల స్వీకరణ, అక్టోబర్ 26న అప్పీళ్ల పరిష్కారం ఉంటాయని పేర్కొన్నారు. అక్టోబర్ 27న నామినేషన్ల ఉపసంహరణతో పాటు తుది అభ్యర్థుల జాబితా ప్రకటిస్తారని తెలిపారు. నవంబర్ 3న పోలింగ్, అవసరమైతే నవంబర్ 4న రీపోలింగ్, నవంబర్ 5న ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన ఉంటాయని వివరించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలును పర్యవేక్షించేందుకు జిల్లావ్యాప్తంగా ఫ్లయింగ్ స్క్వాడ్లు, స్టాటిక్ సర్వైలెన్స్ బృందాలు నిరంతరం నిఘా ఉంచుతాయని తెలిపారు. అభ్యర్థులు గరిష్టంగా నాలుగు సెట్ల నామినేషన్లు దాఖలు చేయవచ్చని, పత్రాల్లో అన్ని వివరాలను జాగ్రత్తగా పరిశీలించి సమర్పించాలని సూచించారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థుల వాహనాలను రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి 100 మీటర్ల దూరంలోనే నిలిపివేయాలని స్పష్టం చేశారు. నామినేషన్ సమర్పించేందుకు అభ్యర్థితో పాటు మరో ఇద్దరికి మాత్రమే కార్యాలయంలోకి అనుమతి ఉంటుందని తెలిపారు. ప్రచార కార్యక్రమాలకు పోలీసుల ముందస్తు అనుమతి తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ అధికారులు ఏ రాజకీయ పార్టీకి





అనుకూలంగా వ్యవహరించకుండా నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. పదవులను దుర్వినియోగం చేసినట్లు తేలితే సంబంధిత అధికారులపై కఠిన శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆర్డీవో బాలకృష్ణ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పురపాలక సంఘం, నగర పంచాయతీ అభ్యర్థుల ఎన్నికల వ్యయ పరిమితులు ఇవే

**పురపాలక సంఘం అధ్యక్ష అభ్యర్థికి రూ.20 లక్షలు, వార్డు సభ్యుడికి రూ.7.50 లక్షలు**

**నగర పంచాయతీ అధ్యక్ష అభ్యర్థికి రూ.10 లక్షలు, సభ్యుడికి రూ.5 లక్షలు**

**ఎన్నికల ఖర్చుల వివరాలు 45 రోజుల్లో సమర్పించాలి**

**నిబంధనలు ఉల్లంఘిస్తే అనర్హత వేటు పడే అవకాశం**



నరసరావుపేట, అక్టోబర్ 19: (మహి న్యూస్): పురపాలక సంఘాలు, నగర పంచాయతీల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల వ్యయ పరిమితులను రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిందని జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు భరణి తెలిపారు. సోమవారం నరసరావుపేట కలెక్టర్ కార్యాలయంలోని గుర్రం జాషువా సమావేశ మందిరంలో డివిజన్, నియోజకవర్గ, మండల స్థాయి ఎన్నికల వ్యయ పరిశీలకులు, అకౌంటింగ్ బృందాలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భరణి మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన వ్యయ పరిమితుల ప్రకారం అభ్యర్థుల ఖర్చుల వివరాలను నమోదు చేయాలని సూచించారు.



### ఎన్నికల వ్యయ పరిమితులు:

పురపాలక సంఘం అధ్యక్ష అభ్యర్థి -- రూ.20 లక్షలు ౖ పురపాలక సంఘం వార్డు సభ్యుడి అభ్యర్థి -- రూ.7.50 లక్షలు ౖ నగర పంచాయతీ అధ్యక్ష అభ్యర్థి -- రూ.10 లక్షలు ౖ నగర పంచాయతీ సభ్యుడి అభ్యర్థి -- రూ.5 లక్షలు అభ్యర్థి నామినేషన్ దాఖలు చేసిన సమయంలో చెల్లించిన డిపాజిట్ నుంచి ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు చేసే ఖర్చుల వివరాలను నమోదు చేయాలని తెలిపారు. ఎన్నికలు ముగిసిన 45 రోజుల్లోపు అభ్యర్థులు తమ ఎన్నికల వ్యయ వివరాలను సంబంధిత రిటర్నింగ్ అధికారులకు సమర్పించాలని స్పష్టం చేశారు. నిర్ణీత గడువులో ఎన్నికల ఖర్చుల వివరాలు సమర్పించని అభ్యర్థులకు మూడేళ్ల వరకు ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం లేకుండా అనర్హత విధించే అవకాశం ఉందని తెలిపారు. గెలిచిన అభ్యర్థులు కూడా గడువులోగా వ్యయ వివరాలు సమర్పించకపోతే అనర్హతకు గురయ్యే అవకాశం ఉందని వివరించారు. అకౌంటింగ్ బృందాలు ప్రతి పోటీ అభ్యర్థి ఖర్చుల వివరాలను కచ్చితంగా నమోదు చేయాలని, అభ్యర్థులు నిర్దేశించిన పరిమితులకు లోబడే వ్యయం చేయాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పక్కాగా అమలు చేయాలని, నిబంధనలకు విరుద్ధంగా జరిగే అంశాలను ఉపేక్షించరాదని ఆదేశించారు. ఎన్నికల వ్యయ కమిటీలు, స్టాటిక్ సర్వైలెన్స్ బృందాలు, వీడియో వీక్షణ బృందాలు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి పర్యవేక్షణ బృందాలు రేయింబవళ్లు తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. సంబంధిత నోడల్ అధికారులు ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు భరణి ఆదేశించారు. ఈ సమావేశంలో నోడల్ అధికారి పద్మజ, శిక్షకురాలు ప్రశాంతి, ఎన్నికల వ్యయ పరిశీలన బృందాల సభ్యులు పాల్గొన్నారు.

EDITOR and PUBLISHER and OWNED BY NEELI RAMASUBBAIAH, PUBLISHED AT 1/702, BEHIND BHARAT PETROL PUMP, GUNTUR, A.P - 522001.PRINTED AT VSAR PUBLICATIONS178/1, ANJANEYA VAGU, KOTHAPETA,VIJAYAWADA (URBAN), N T R, A.P -520001. RNI NO : APTEL/26/A7632. Cell 90 59 58 58 98. Email : mahinewsindia@gmail.com, website : https//epaper.mahinewsindia.com

RNI : APTEL/25/A0108
# మహి న్యూస్
www.mahinewsindia.com
epaper: https://epaper.mahinewsindia.com
తెలుగు దినపత్రిక



## జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలి

### నామినేషన్ల నుంచి కౌంటింగ్ వరకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి
### బ్యాలెట్ బాక్సుల భద్రతకు స్ట్రాంగ్ రూముల వద్ద కట్టుదిట్టమైన చర్యలు
### కౌంటింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు సిద్ధం చేయాలి






తిరుపతి, అక్టోబర్ 18: (మహి న్యూస్): జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ అనిల్ చంద్ర పునేటా జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. సోమవారం విజయవాడ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా ఎన్నికల అధికారులతో ఎన్నికల నిర్వహణపై సమీక్షించి దిశానిర్దేశం చేశారు. నామినేషన్ల ప్రక్రియ నుంచి ఓట్ల లెక్కింపు వరకు ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, ఎన్నికలు సజావుగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎన్నికల అనంతరం బ్యాలెట్ బాక్సులను భద్రపరిచే స్ట్రాంగ్ రూముల వద్ద పటిష్టమైన భద్రత కల్పించాలని, కౌంటింగ్ కేంద్రాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని కమిషనర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో తిరుపతి జిల్లా కలెక్టరేట్ మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఎన్నికల సాధారణ పరిశీలకుడు డాక్టర్ మామిళ్లపల్లి వరప్రసాద్, వ్యయ పరిశీలకుడు కే. మహబూబ్ బాషా, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, డీఆర్వో జి. నరసింహులు, జెడ్పీ డిప్యూటీ సీఈవో రమణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లాలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

### 28 జెడ్పీటీసీ, 419 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు
### అక్టోబర్ 21 నుంచి 23 వరకు నామినేషన్ల స్వీకరణ
### నవంబర్ 3న పోలింగ్, నవంబర్ 5న ఓట్ల లెక్కింపు
### 1,548 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు.. 12.42 లక్షల మంది ఓటర్లు



నరసరావుపేట, అక్టోబర్ 19: (మహి న్యూస్): పల్నాడు జిల్లాలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు చేస్తోందని జిల్లా సంయుక్త కలెక్టర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి సంజనా శ్రీహర్ష తెలిపారు. సోమవారం నరసరావుపేట ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె ఎన్నికల షెడ్యూల్, ఏర్పాట్ల వివరాలను వెల్లడించారు. ఎంపీటీసీ స్థానాలకు సంబంధిత మండలాల్లో రిటర్నింగ్ అధికారులు నామినేషన్లు స్వీకరిస్తారని, జెడ్పీటీసీ స్థానాలకు నరసరావుపేట ఆర్డీఓ కార్యాలయంలో తాను నామినేషన్లు స్వీకరిస్తానని తెలిపారు.

#### ఎన్నికల షెడ్యూల్ వివరాలు

అక్టోబర్ 21 నుంచి 23వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. అక్టోబర్ 24న నామినేషన్ల పరిశీలన ఉంటుంది. తిరస్కరణకు గురైన నామినేషన్లపై అక్టోబర్ 25న అప్పీల్ చేసుకోవచ్చు. ఎంపీటీసీ అభ్యర్థులు ఆర్డీఓ కార్యాలయాల్లో, జెడ్పీటీసీ అభ్యర్థులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అప్పీల్ దాఖలు చేయాలి. అక్టోబర్ 27న నామినేషన్ల ఉపసంహరణ అనంతరం తుది అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తారు. నవంబర్ 3న పోలింగ్ నిర్వహించనుండగా, నవంబర్ 5న ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. కౌంటింగ్ పూర్తయిన వెంటనే ఫలితాలు ప్రకటిస్తారు. జిల్లాలోని 28 జెడ్పీటీసీ, 419 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. మొత్తం 12.42 లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఎన్నికల కోసం 1,548 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా, వాటిలో 706 హైపర్ సెన్సిటివ్, 488 సెన్సిటివ్ కేంద్రాలు ఉన్నట్లు సంయుక్త కలెక్టర్ తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుకు మండల స్థాయిలో స్టాటిక్ సర్వైలెన్స్ బృందాలు, ఫ్లయింగ్ స్క్వాడ్లు, ఎంసీసీ బృందాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. వీటికి మెజిస్ట్రీరియల్ అధికారాలు అప్పగించామని, సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద 24 గంటల పాటు తనిఖీలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు, ప్రజలు జిల్లా యంత్రాంగానికి సహకరించాలని సంయుక్త కలెక్టర్ సంజనా శ్రీహర్ష విజ్ఞప్తి చేశారు.

## ఎన్నికల్లో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలి

### మున్సిపల్, పరిషత్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలి
### అవసరమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలి
### సాధారణ, వ్యయ పరిశీలకులు, పోలీసు అధికారులు సమన్వయంతో పనిచేయాలి




అక్టోబర్ 19: (మహి న్యూస్): ప్రస్తుతం జరుగుతున్న మున్సిపల్, పరిషత్ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేలా జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా సూచించారు. సోమవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్, కార్యదర్శి మల్లికార్జున, ఐజీ రాజకుమారితో కలిసి జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు అవకాశం లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాల్లో నియమించిన సాధారణ పరిశీలకులు, వ్యయ పరిశీలకులు, పోలీసు ఉన్నతాధికారులు పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల పాల్గొన్నారు.

## ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో నిబంధనలు పక్కాగా అమలు చేయాలి

### నామినేషన్ల స్వీకరణ, పరిశీలనలో అప్రమత్తంగా వ్యవహరించాలి
### రిజర్వ్‌డ్ స్థానాల ధ్రువపత్రాలు, అఫిడవిట్లు, డిపాజిట్లను నిబంధనల ప్రకారం పరిశీలించాలి
### ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, వీడియో గ్రాఫీకి ప్రాధాన్యం ఇవ్వాలి




తిరుపతి, అక్టోబర్ 19: (మహి న్యూస్): స్థానిక సంస్థల ఎన్నికలు--2026లో భాగంగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలను నిబంధనల ప్రకారం నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ సూచించారు. రిటర్నింగ్ అధికారులు (ఆర్వోలు), సహాయ రిటర్నింగ్ అధికారులు (ఏఆర్వోలు) ఎన్నికల నిబంధనలపై పూర్తి అవగాహనతో బాధ్యతాయుతంగా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని తెలిపారు. సోమవారం తిరుపతి కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, జిల్లా జెడ్పీ సీఈవో శోభన్ బాబుతో కలిసి రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులకు ఎన్నికల నిర్వహణపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిబంధనల పుస్తకాన్ని పూర్తిగా చదివి, ప్రతి అంశంపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, తిరస్కరణ వంటి అంశాల్లో నిబంధనల ప్రకారమే నిర్ణయాలు తీసుకోవాలని, సందేహాలు ఉంటే ఉన్నతాధికారులను సంప్రదించి స్పష్టత పొందాలని తెలిపారు. శాంతిభద్రతలను పర్యవేక్షిస్తూ, ఎన్నికల ప్రక్రియలోని ముఖ్యమైన



ఘట్టాలను వీడియో గ్రాఫీ చేయాలని ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు మాట్లాడుతూ నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, ఉపసంహరణ ప్రక్రియలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. నామినేషన్ పత్రాలు, రిజర్వ్‌డ్ స్థానాల అభ్యర్థుల కుల ధ్రువీకరణ పత్రాలు, డిక్లరేషన్లు, ఫారమ్-బి, అఫిడవిట్లు, సెక్యూరిటీ డిపాజిట్లు, అభ్యర్థులు, ప్రతిపాదకుల ఓటరు అర్హతలను నిబంధనల ప్రకారం పరిశీలించాలని తెలిపారు. నామినేషన్ కేంద్రంలో అభ్యర్థి, ప్రతిపాదకుడు, మరో వ్యక్తికి మాత్రమే అనుమతి ఉండే నిబంధనను పాటించాలని చెప్పారు. నామినేషన్ పత్రాలపై వరుస సంఖ్య, తేదీ, సమయం నమోదు చేసి రసీదు ఇవ్వాలని, అనుబంధ పత్రాలను



చెక్‌లిస్ట్ ప్రకారం పరిశీలించి రికార్డులను భద్రపరచాలని సూచించారు. అఫిడవిట్లలో క్రిమినల్ కేసులు, ఆస్తులు, అప్పుల వివరాలు పూర్తిగా నమోదు అయ్యాయో లేదో పరిశీలించాలని తెలిపారు. చిన్నపాటి అక్షర లేదా ముద్రణ దోషాల కారణంగా నామినేషన్లను తిరస్కరించకుండా నిబంధనల మేరకు నిర్ణయాలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియలో అభ్యర్థులందరికీ సమాన అవకాశాలు కల్పిస్తూ, నామినేషన్ల స్వీకరణ నుంచి ఉపసంహరణ వరకు ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సమన్వయంతో విధులు నిర్వహించాలని సూచించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలి

### చిత్తూరు జిల్లాలో 370 ఎంపీటీసీ, 22 జెడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు
### అక్టోబర్ 21 నుంచి 23 వరకు నామినేషన్ల స్వీకరణ
### ఎంపీటీసీ అభ్యర్థులకు రూ.4 లక్షలు, జెడ్పీటీసీ అభ్యర్థులకు రూ.8 లక్షల వ్యయ పరిమితి
### నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు

చిత్తూరు, అక్టోబర్ 19: (మహి న్యూస్): చిత్తూరు జిల్లాలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలతో పాటు మూడు దశల్లో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ రాజకీయ పార్టీలు, అభ్యర్థులకు సూచించారు. ఎన్నికల నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సోమవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 370 ఎంపీటీసీ, 22 జెడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. అక్టోబర్ 21 నుంచి 23వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. ఎంపీటీసీ స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులు సంబంధిత మండల పరిషత్ కార్యాలయాల్లో, జెడ్పీటీసీ అభ్యర్థులు జిల్లా పరిషత్ కార్యాలయంలో నామినేషన్లు దాఖలు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం అక్టోబర్ 24న నామినేషన్ల పరిశీలన, అక్టోబర్ 27న ఉపసంహరణ ప్రక్రియ నిర్వహించి, అనంతరం తుది అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తారు. నవంబర్ 3న పోలింగ్, నవంబర్ 5న ఓట్ల లెక్కింపు జరగనుంది. నామినేషన్ల స్వీకరణకు ప్రతిరోజూ ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సమయం కేటాయించినట్లు తెలిపారు.

#### ఎన్నికల వ్యయ పరిమితులు, డిపాజిట్లు

ఎంపీటీసీ అభ్యర్థుల ఎన్నికల వ్యయ పరిమితి రూ.4 లక్షలు కాగా, జెడ్పీటీసీ అభ్యర్థులకు రూ.8 లక్షలుగా నిర్ణయించారు. సెక్యూరిటీ డిపాజిట్ వివరాలు ఇలా ఉన్నాయి.

ఎంపీటీసీ జనరల్, ఇతర కేటగిరీలు -- రూ.3,000
ఎంపీటీసీ ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులు -- రూ.1,500
జెడ్పీటీసీ జనరల్, ఇతర కేటగిరీలు -- రూ.6,000
జెడ్పీటీసీ ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులు -- రూ.3,000

ఎన్నికల ప్రచారానికి సంబంధించిన నిబంధనలను కూడా అభ్యర్థులు పాటించాలని కలెక్టర్ సూచించారు. నామినేషన్ కేంద్రాల పరిసరాల్లో 100 మీటర్ల పరిధిలో రాజకీయ ఊరేగింపులు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. మైకుల ద్వారా ప్రచారం ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే నిర్వహించాలని, పోలీసుల లేదా రిటర్నింగ్ అధికారి ముందస్తు అనుమతి తీసుకోవాలని తెలిపారు. ర్యాలీలు, సభలు, వాహనాల వినియోగానికి కూడా అనుమతి తప్పనిసరని పేర్కొన్నారు. అనుమతి లేని ఫ్లెక్సీలు, ప్రచార సామగ్రిని ఏర్పాటు చేయరాదని, దేవాలయాలు, చర్చిలు, మసీదుల వంటి ప్రార్థనా స్థలాల్లో ఎన్నికల ప్రచారం నిషిద్ధమని తెలిపారు. కులం, మతం ఆధారంగా ఓట్లు కోరడం, రెచ్చగొట్టే ప్రసంగాలు చేయడం, నిరాధార ఆరోపణలు చేయడం వంటి చర్యలకు పాల్పడరాదని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఎన్నికలకు సంబంధించిన సందేహాలు, ఫిర్యాదుల కోసం రిటర్నింగ్ అధికారులు లేదా సంబంధిత తహశీల్దారులను సంప్రదించాలని, ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు రాజకీయ పార్టీలు, అభ్యర్థులు అధికారులకు సహకరించాలని కోరారు.

## ఎంపీటీసీ, జడ్పీటీసీ నామినేషన్లకు రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్

### అక్టోబర్ 21 నుంచి 23 వరకు నామినేషన్ల స్వీకరణ
### అక్టోబర్ 24న నామినేషన్ల పరిశీలన, నవంబర్ 3న పోలింగ్
### నవంబర్ 5న ఓట్ల లెక్కింపు
### - జిల్లా కలెక్టర్ సి.ఎం.సాయికాంత్ వర్మ




గుంటూరు, అక్టోబర్ 19: (మహి న్యూస్): ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నామినేషన్లకు రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసిందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సి.ఎం. సాయికాంత్ వర్మ తెలిపారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి ఎన్నికల షెడ్యూల్, ఏర్పాట్లను వివరించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు అక్టోబర్ 21 నుంచి 23 వరకు నామినేషన్లు స్వీకరిస్తామని కలెక్టర్ తెలిపారు. అక్టోబర్ 24న నామినేషన్ల పరిశీలన, 25న తిరస్కరించిన నామినేషన్లపై అప్పీళ్ల స్వీకరణ, 26న అప్పీళ్ల పరిష్కారం, 27న నామినేషన్ల ఉపసంహరణ ఉంటాయని వివరించారు. నవంబర్ 3న పోలింగ్, నవంబర్ 5న ఓట్ల లెక్కింపు నిర్వహిస్తామని పేర్కొన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పటిష్టంగా అమలు చేస్తున్నామని తెలిపారు. నిఘా కోసం 50 స్టాటిక్ సర్వైలెన్స్ బృందాలు, 50 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. సున్నిత, అత్యంత సున్నిత పోలింగ్ కేంద్రాలను గుర్తించామని చెప్పారు. గుంటూరు నగరపాలక సంస్థ, తెనాలి పురపాలక సంఘం ఎన్నికల ప్రక్రియతో పాటు ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు చేపడుతున్న ఏర్పాట్లను వివరించారు. ప్రతి నామినేషన్‌ను రిటర్నింగ్ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని, చెక్‌లిస్ట్ ఆధారంగా ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించినట్లు కలెక్టర్ తెలిపారు. రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల వద్ద హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. కుల ధ్రువీకరణ పత్రాలు, నిరభ్యంతర పత్రాలు (ఎన్ఓసీ) సకాలంలో జారీ అయ్యేలా నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో ఒకే రోజు వచ్చిన 1,100 ఎన్ఓసీ దరఖాస్తులను కూడా రాత్రికి రాత్రే జారీ చేసినట్లు వివరించారు. ఎన్నికలు పారదర్శకంగా, ప్రశాంతంగా, సజావుగా జరిగేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. ఎన్నికలకు సంబంధించిన సమస్యలు, సందేహాలను అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై ఫిర్యాదులు చేసేందుకు, ఎన్నికలకు సంబంధించిన వివరాలు తెలుసుకునేందుకు కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్/కాల్ సెంటర్ నంబర్ 08632 234014ను సంప్రదించవచ్చని తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.ఎస్.కె. ఖాజావలి మాట్లాడుతూ ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికల కోసం ఉపాధ్యాయులు నవంబర్ 6వ తేదీలోగా ఓటర్లుగా నమోదు చేసుకోవాలని సూచించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ జిల్లాలో పట్టణ ఎన్నికల ప్రక్రియ ఇప్పటివరకు ప్రశాంతంగా సాగుతోందని, అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి. జ్యోతి బసు, జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి బోట్ల బ్రహ్మయ్య, టీడీపీ ప్రతినిధులు కంచర్ల శివరామయ్య, ఎన్. ఓంకార్, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి డా. టి. సేవకుమార్, బీఎస్పీ ప్రతినిధి చిరతన గండ్ల వాసు, సీపీఎం ప్రతినిధి బి. ముత్యాలరావు, వైఎస్సార్‌సీపీ ప్రతినిధి వై. పిచ్చిరెడ్డి, జనసేన పార్టీ ప్రతినిధి త్రినాథ్, బీజేపీ ప్రతినిధి వై.వి. సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## కౌంటింగ్, ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

### ఎన్నికల సామగ్రి పంపిణీ, స్వీకరణకు వార్డుల వారీగా కౌంటర్లు ఏర్పాటు చేయాలి
### కౌంటింగ్ కేంద్రాల్లో పటిష్ట భద్రత, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి
### పోలింగ్‌కు ముందు 48 గంటలు, ఓట్ల లెక్కింపు రోజున మద్యం దుకాణాలు మూసివేయాలి



తెనాలి, అక్టోబర్ 19: (మహి న్యూస్): తెనాలి పురపాలక ఎన్నికల కౌంటింగ్, ఎన్నికల సామగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలను జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సి.ఎం. సాయికాంత్ వర్మ సోమవారం పరిశీలించారు. జె.ఎం.జె. కళాశాల, నన్నపనేని వెంకటరావు ఇంజనీరింగ్ కళాశాలల్లో ఈ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెనాలి మున్సిపల్ కమిషనర్ జె. రామ అప్పల నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సామగ్రి పంపిణీ ప్రక్రియ పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు. వార్డుల వారీగా కౌంటర్లు ఏర్పాటు చేసి, ప్రతి కౌంటర్‌లో స్టాట్యూటరీ, నాన్‌స్టాట్యూటరీ సామగ్రిని విడివిడిగా అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రతి కౌంటర్ వద్ద తగినంత సిబ్బందిని నియమించాలని, తాగునీరు, మరుగుదొడ్లు వంటి సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. చెక్‌లిస్ట్ ఆధారంగా ముందుగానే అన్ని ఏర్పాట్లను పరిశీలించుకోవాలని ఆదేశించారు. పోలింగ్ అనంతరం ఎన్నికల సామగ్రి స్వీకరణ కూడా క్రమపద్ధతిలో జరగాలని, వార్డుల వారీగా కౌంటర్లు ఏర్పాటు చేసి సిబ్బందిని నియమించాలని సూచించారు. స్టాట్యూటరీ, నాన్‌స్టాట్యూటరీ, ఇతర సామగ్రిని వేర్వేరుగా పరిశీలించి స్వీకరించాలని తెలిపారు. పంపిణీ, స్వీకరణ విధుల్లో పాల్గొనే సిబ్బందికి ముందుగానే శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. కౌంటింగ్ కేంద్రాల్లో పటిష్ఠ భద్రత ఏర్పాటు చేయాలని, కౌంటింగ్ ఏజెంట్లకు అవసరమైన ఏర్పాట్లు కల్పించాలని సూచించారు. బెంచీలు, సీసీ కెమెరాలు, రిటర్నింగ్ అధికారులు కూర్చునే ప్రదేశాలతో పాటు ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. కేంద్రాల్లోకి ఎవరికి అనుమతి ఉంటుంది, ఎవరికి ఉండదనే విషయంపై స్పష్టత ఉండాలని, రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై ఫిర్యాదులు చేసేందుకు, ఎన్నికలకు సంబంధించిన సందేహాలు నివృత్తి చేసుకునేందుకు 08632 234014 హెల్ప్‌డెస్క్/కాల్ సెంటర్‌ను సంప్రదించవచ్చని కలెక్టర్ తెలిపారు.

#### ఎన్నికల వేళ మద్యం దుకాణాలు బంద్

ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు జిల్లా ఎన్నికల యంత్రాంగం సిద్ధంగా ఉందని







కలెక్టర్ తెలిపారు. పోలింగ్ ముగియడానికి నిర్ణయించిన సమయానికి ముందు 48 గంటల వ్యవధిలో, అలాగే ఓట్ల లెక్కింపు రోజున సంబంధిత పోలింగ్ పరిధిలోని మద్యం దుకాణాలు, బార్లు, కల్లు దుకాణాలను పూర్తిగా మూసివేయాలని ఆదేశించారు. ఈ నిబంధనలను అమలు చేసేందుకు రెవెన్యూ, ఎక్సైజ్, పోలీసు శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెనాలి ఆర్డీవో కె. శ్రీరమణి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి. జ్యోతి బసు, తెనాలి ఎంపీటీసీ రిటర్నింగ్ అధికారి కె. దుర్గాబాయి, తెనాలి డీఎస్పీ బి. జనార్ధనరావు, తహసీల్దార్ గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

EDITOR and PUBLISHER and OWNED BY NEELI RAMASUBBAIAH, PUBLISHED 9147/1, SRI LAKSHMI NARASIMHA YOGIMAILAVARAM ARCH ROAD, YOGIMAILAVARAM,TIRUPATHI,AP - 517503.A.P .VSAR PUBLICATIONSDOOR NO. 403, PANTA STREET, TIRUPATHI - 517501.RNI NO : APTEL/26/A5325. Cell 90 59 58 58 98. Email : mahinewsindia@gmail.com, website : https//epaper.mahinewsindia.com

# నామినేషన్ల పరిశీలనలో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

**ఎన్నికల నిబంధనల ప్రకారం నామినేషన్ల పరిశీలన చేపట్టాలి**

**కుల ధ్రువీకరణ పత్రాల జారీలో జాప్యం లేకుండా చూడాలి**

**సందేహాలుంటే ఎన్నికల మాన్యువల్, తాజా మార్గదర్శకాల ప్రకారం నిర్ణయాలు తీసుకోవాలి**




కర్నూలు, అక్టోబర్ 19: (మహి న్యూస్): స్థానిక సంస్థల ఎన్నికలు--2026లో భాగంగా నామినేషన్ల పరిశీలన ప్రక్రియను ఎన్నికల నిబంధనల ప్రకారం అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు. సోమవారం అర్బన్ లోకల్ బాడీస్ ఎన్నికల నిర్వహణ, నామినేషన్ల పరిశీలన అంశాలపై మున్సిపల్ కమిషనర్లు, రిటర్నింగ్ అధికారులు, ఏఆర్వోలు, నోడల్ అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నామినేషన్ల పరిశీలన సమయంలో నిబంధనల ప్రకారం నిర్ణయాలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అభ్యర్థులకు అవసరమైన కుల ధ్రువీకరణ పత్రాల జారీలో జాప్యం జరగకుండా చూడాలని సూచించారు. తహశీల్దార్ల స్థాయిలో ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. నామినేషన్ల పరిశీలనలో సందేహాలు తలెత్తితే ఎన్నికల మాన్యువల్‌తో పాటు ఎన్నికల సంఘం జారీ చేసిన తాజా మార్గదర్శకాలను పరిశీలించి నిర్ణయాలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, కర్నూలు మున్సిపల్ కమిషనర్ ఓబులేసు, ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, రిటర్నింగ్ అధికారులు, ఏఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు పోలీసు హెడ్‌క్వార్టర్స్‌లో ఆయుధ పూజ

**జిల్లా ప్రజలు, మీడియా ప్రతినిధులు, పోలీసు అధికారులు, సిబ్బందికి విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ విక్రాంత్ పాటిల్ దంపతులు**

**దుర్గాదేవి, జమ్మిచెట్టు, పోలీసు ఆయుధాలు, వాహనాలకు ప్రత్యేక పూజలు**



కర్నూలు, అక్టోబర్ 19: (మహి న్యూస్) : విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని కర్నూలు జిల్లా ప్రజలు, మీడియా ప్రతినిధులు, పోలీసు అధికారులు, సిబ్బందికి జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్, ఏపీఎస్పీ రెండో బెటాలియన్ కమాండెంట్ దీపికా పాటిల్ ఐపీఎస్ దసరా శుభాకాంక్షలు తెలిపారు.



సోమవారం కర్నూలు పోలీసు హెడ్‌క్వార్టర్స్‌లో సంప్రదాయబద్ధంగా నిర్వహించిన ఆయుధ పూజలో ఎస్పీ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోలీసు ఆయుధాగారంలోని ఆయుధాలను అలంకరించి, దుర్గాదేవి చిత్రపటం, జమ్మిచెట్టు, పోలీసు ఆయుధాలు, వాహనాలకు పూజలు చేశారు. విజయానికి ప్రతీకగా నిలిచే విజయదశమి ప్రతి ఒక్కరి జీవితాల్లో విజయాన్ని అందించాలని, అందరూ ఆనందంగా దసరా పండుగను జరుపుకోవాలని ఎస్పీ విక్రాంత్ పాటిల్, కమాండెంట్ దీపికా పాటిల్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, కృష్ణమోహన్, కర్నూలు డీఎస్పీ రాఘవేంద్ర, పోలీస్ వెల్ఫేర్ డాక్టర్ స్రవంతి, సీఐలు, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యం

**గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలి**

**నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలి**

**సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలపై దృష్టి సారించాలి**




పాణ్యం, అక్టోబర్ 19: (మహి న్యూస్): స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలను కైవసం చేసుకోవడమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పాణ్యం ఎమ్మెల్యే, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరిత రెడ్డి సూచించారు. పాణ్యం మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల పరిధిలోని అన్ని గ్రామాల ముఖ్య నాయకులు, క్లస్టర్ యూనిట్ ఇన్‌చార్జులు, బూత్ ఇన్‌చార్జులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గౌరు చరిత రెడ్డితో పాటు నందికొట్కూరు టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి గౌరు వెంకట రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గౌరు చరిత రెడ్డి మాట్లాడుతూ గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ఎన్నికల లక్ష్యాలను సాధించే దిశగా ముందుకు సాగాలని సూచించారు.



# జెడ్పీటీసీ నామినేషన్లకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సదుపాయాలు కల్పించాలి**

**నామినేషన్ కేంద్రంలో అధికారులకు స్పష్టంగా విధులు కేటాయించాలి**

**కేంద్రం వద్ద రద్దీ నియంత్రణ, 100 మీటర్ల పరిధి వెలుపల పార్కింగ్ ఏర్పాటు చేయాలి**



నంద్యాల, అక్టోబర్ 19: (మహి న్యూస్): జెడ్పీటీసీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టి, అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన జెడ్పీటీసీ ఎన్నికల నామినేషన్ కేంద్రం, ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాలను కలెక్టర్ సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రిటర్నింగ్ అధికారి (ఆర్వో), సహాయ రిటర్నింగ్ అధికారులు (ఏఆర్వోలు), హెల్ప్ డెస్క్ సిబ్బందికి కేటాయించిన ప్రదేశాలను స్పష్టంగా నిర్దేశించాలని సూచించారు. విధుల నిర్వహణలో గందరగోళానికి తావులేకుండా చూడాలని, నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థులు వేచి ఉండేందుకు తగిన స్థలం ఏర్పాటు చేయాలని తెలిపారు. కేంద్రం వద్ద రద్దీ నియంత్రణకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎన్నికల నిబంధనల ప్రకారం నామినేషన్ కేంద్రానికి 100 మీటర్ల పరిధికి వెలుపల వాహనాల పార్కింగ్ ఏర్పాటు చేయాలని, ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని పేర్కొన్నారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను అధికారులు సమన్వయంతో నిర్వహిస్తూ, ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించి ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, సజావుగా నిర్వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో ఎస్‌డీపీఓ సుస్మిత, జిల్లా పరిషత్ సీఈఓ శివశంకర్, డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బ్యాలెట్ పత్రాల ముద్రణకు పకడ్బందీ ఏర్పాట్లు

**మేయర్, కార్పొరేటర్ల ఎన్నికలకు 10 లక్షల బ్యాలెట్ పత్రాల ముద్రణ**

**ముద్రణలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకూడదు**

**భద్రత, గోప్యతకు అత్యంత ప్రాధాన్యత**

**ప్రింటింగ్ ప్రెస్‌ల వద్ద పోలీస్ బందోబస్తు, సీసీ కెమెరాలు, బారికేడ్లు ఏర్పాటు చేయాలి**




కర్నూలు, అక్టోబర్ 19: (మహి న్యూస్): కర్నూలు నగరపాలక సంస్థ పరిధిలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి బ్యాలెట్ పత్రాల ముద్రణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అడిషనల్ ఎలక్షన్ అథారిటీ, నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు అధికారులను ఆదేశించారు.



సోమవారం పాత బస్టాండ్, కొత్త బస్టాండ్ ప్రాంతాల్లోని ప్రింటింగ్ ప్రెస్‌లను ఆయన పరిశీలించారు. మేయర్, కార్పొరేటర్ అభ్యర్థుల ఎన్నికలకు సంబంధించి మొత్తం 10 లక్షల బ్యాలెట్ పత్రాల ముద్రణకు తీసుకోవాల్సిన చర్యలు, భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఎస్‌బీఐ ఎంప్లాయీస్ కాలనీలోని నగరపాలక సంస్థ సమావేశ భవనంలో ప్రింటింగ్ ప్రెస్ నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, కర్నూలు నగరపాలక సంస్థ పరిధిలో 4,79,861 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ప్రతి ఓటరు మేయర్ అభ్యర్థికి ఒక బ్యాలెట్ పత్రం, కార్పొరేటర్ అభ్యర్థికి మరో బ్యాలెట్ పత్రం ద్వారా ఓటు వేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. వీటికి అదనంగా పోలింగ్ కేంద్రాల్లో 10 శాతం బ్యాలెట్ పత్రాలను అందుబాటులో ఉంచాల్సి ఉంటుందని తెలిపారు. ఈ నేపథ్యంలో దాదాపు 10 లక్షల బ్యాలెట్ పత్రాల ముద్రణలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని ఆదేశించారు. ముద్రణ ప్రక్రియలో పూర్తి గోప్యత పాటించడంతో పాటు బ్యాలెట్ పత్రాల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రింటింగ్ ప్రెస్‌లలోకి అనధికార వ్యక్తులు ప్రవేశించకుండా చర్యలు తీసుకోవాలని, పోలీస్ శాఖతో సమన్వయం చేసుకుని పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రింటింగ్ ప్రెస్ కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు, బారికేడ్లు ఏర్పాటు చేసి నిరంతరం భద్రతను పర్యవేక్షించాలని ఆదేశించారు. చివరి బ్యాలెట్ పత్రం ముద్రణ పూర్తయ్యే వరకు నిరంతరాయంగా ప్రక్రియ కొనసాగించాలని, ముద్రించిన బ్యాలెట్ పత్రాల లెక్కింపు, భద్రపరచడం, తరలింపును ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం నిర్వహించాలని స్పష్టం చేశారు. అనంతరం అథెనా స్కూల్‌లో ఏర్పాటు చేస్తున్న కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. పోలింగ్‌కు ముందు రోజు ప్రిసైడింగ్ అధికారులకు ఎన్నికల సామగ్రి పంపిణీ చేసేందుకు చేపడుతున్న




రిసెప్షన్ ఏర్పాట్లను సమీక్షించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం తాజా మార్గదర్శకాల ప్రకారం కౌంటింగ్ కేంద్రంలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్.జి.వి. కృష్ణ, ఎస్ఈ రమణమూర్తి, ఎంఈలు మనోహర్ రెడ్డి, గిరిరాజ్, డీసీపీ శబ్నం శాస్త్రీ, కార్యదర్శి నాగరాజు, ఆర్వో వాజిద్, డీఈఈలు నరేష్, పవన్ కుమార్ రెడ్డి, కృష్ణలత, శ్రీనివాసన్, ఎలక్ట్రికల్ సూపర్వైజర్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# బన్ని ఉత్సవాన్ని ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

**హింసకు దూరంగా ఉండాలి..**

**కర్రలతో దాడులకు పాల్పడవద్దు**

**190 మందిపై బైండోవర్ చర్యలు..**

**300 కర్రలు స్వాధీనం**

**5 చెక్‌పోస్టులు, 10 పోలీసు పికెట్లు ఏర్పాటు**

**1,000 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు.. సీసీ కెమెరాలు, డ్రోన్లతో నిఘా**




కర్నూలు, అక్టోబర్ 19: (మహి న్యూస్): దసరా సందర్భంగా అక్టోబర్ 21న హోళగుంద మండలం దేవరగట్టులో నిర్వహించే శ్రీ మాలమల్లేశ్వర స్వామి బన్ని ఉత్సవాన్ని సంప్రదాయబద్ధంగా, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఉత్సవంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 1,000 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బన్ని ఉత్సవం సంప్రదాయానికి ప్రతీక అని, కర్రలతో పరస్పరం దాడులు చేసుకోవడానికి వేదికగా భావించకూడదని ఎస్పీ స్పష్టం చేశారు. పాత కక్షలు, వ్యక్తిగత వివాదాలతో హింసకు పాల్పడితే కుటుంబాల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని హెచ్చరించారు. ఉత్సవానికి వచ్చే చిన్నపిల్లల భద్రతపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఉత్సవ ఏర్పాట్లు, భద్రతా చర్యలపై జిల్లా కలెక్టర్‌తో కలిసి కర్నూలు కలెక్టరేట్‌లో, దేవరగట్టులో జిల్లా స్థాయి సమావేశాలు నిర్వహించినట్లు తెలిపారు. పోలీసు, రెవెన్యూ శాఖల సమన్వయంతో నెరణికి, నెరణికి తాండ, కొత్తపేట, అరికెర, ఎల్లార్తి తదితర గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. భద్రతా చర్యల్లో భాగంగా గతంలో ఘర్షణలకు పాల్పడినవారు, అక్రమ మద్యం, నాటుసారా విక్రయదారులను గుర్తించి 190 మందిపై బైండోవర్ చర్యలు తీసుకున్నట్లు ఎస్పీ వెల్లడించారు. 40 కార్డన్ సెర్చ్ ఆపరేషన్లలో సుమారు 300 కర్రలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. 40 లీటర్ల నాటుసారా, 10 లీటర్ల అక్రమ మద్యం కలిపి 50 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేశామని, నాటుసారా తయారీకి సిద్ధం చేసిన 300 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశామని వివరించారు. దేవరగట్టు పరిసర ప్రాంతాల్లో 5 చెక్‌పోస్టులు, 10 పోలీసు పికెట్లు ఏర్పాటు చేశారు. నిరంతర నిఘా కోసం 110 నైట్ విజన్ సీసీ కెమెరాలు, 700 ఎల్ఈడీ లైట్లు, 10 డ్రోన్ కెమెరాలతో పాటు కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సోషల్ మీడియా, ప్రత్యేక అవగాహన వీడియోల ద్వారా ప్రజలకు హింసకు దూరంగా ఉండాలని సందేశం అందిస్తున్నామన్నారు. ఉత్సవంలో దాడులు, అల్లర్లకు పాల్పడితే కేసులు నమోదు చేసి అరెస్టులు సహా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. బన్ని ఉత్సవాన్ని ప్రశాంతంగా నిర్వహించేందుకు భక్తులు, ప్రజలు, నిర్వాహకులు పోలీసు యంత్రాంగానికి సహకరించాలని కోరారు.

# శ్రీశైలంలో దసరా మహోత్సవాలు

శ్రీశైలం, మహి న్యూస్, అక్టోబర్ 19 : శ్రీ దేవీ శరన్నవరాత్ర మహోత్సవాలలో భాగంగా తొమ్మిదవ రోజైన అక్టోబర్ 19 న ఉదయం అమ్మవారికి ప్రాత:కాల పూజలు, విశేషకుంకుమార్చనలు, నవావరణార్చనలు, జపానుష్ఠానాలు, పారాయణలు, సూర్య నమస్కారములు, చండీహోమం, పంచాక్షరి, భ్రామరి, బాలా జపానుష్ఠానములు, చండీపారాయణ, చతుర్వేద పారాయణలు, కుమారీపూజలు జరిపించబడ్డాయి. అదేవిధంగా రుద్రహోమం, రుద్రయాగాంగ జపములు, రుద్ర పారాయణలు జరిపించబడ్డాయి. అదేవిధంగా ఈ సాయంకాలం జపములు, పారాయణలు, నవావరణార్చన, కుంకుమార్చన, చండీ హోమం జరిపించబడుతాయి. అక్టోబర్ 19 న రాత్రి 9.00గంటల నుండి అమ్మవారి ఆస్థానసేవ, సువాసినీపూజలు, రాత్రి గం. 10.00లకు కాళరాత్రిపూజలు జరుగనున్నాయి.

### కుమారీ పూజ

దసరామహోత్సవాలలో భాగంగా ప్రతీరోజు కుమారీ పూజలు నిర్వహించడం జరుగుతోంది. ఈ కుమారిపూజలో రెండుసంవత్సరాల నుంచి పదిసంవత్సరాల వయస్సు ఉన్న బాలికలకు పూలు, పండ్లు, నూతన వస్త్రాలను సమర్పించి పూజించడం జరుగుతోంది. కుమారిపూజ నవరాత్రి ఉత్సవాలలో ఒక ముఖ్యమైన సంప్రదాయం

### సిద్ధిదాయినీ అలంకారం

ఈ నవరాత్రి మహోత్సవాలలో చేయబడుతున్న నవదుర్గ అలంకారాలలో భాగంగా శ్రీ అమ్మవారి ఉత్సవమూర్తిని సిద్ధిదాయినీస్వరూపంలో అలంకరింపజేయడం జరిగింది. సిద్ధిదాయినీదేవి అమ్మవారు చతుర్భుజాలను కలిగి ఉండి కుడివైపున చక్రము, గద, ఎడమవైపున శంఖము, పద్మాలను ధరించి ఉంటుంది. ఈ దేవిని ఉపాసించడం వల్ల అణిమ, మహిమ, గరిమ, లఘిమ మొదలుగు అష్ట (ఎనిమిది) సిద్ధులను పొందవచ్చునని చెప్పబడింది. సర్వదేవతలు, యక్షులు, గంధర్వులు ఈ దేవిని సదా సేవిస్తుంటారని పండితులు పేర్కొంటున్నారు. ఈ అమ్మవారిని పూజించడం వల్ల కోరిన కోర్కెలన్నీ నెరవేరుతాయని చెబుతారు.

### కైలాసవాహనసేవ

ఈ ఉత్సవాలలో శ్రీస్వామిఅమ్మవార్లకు నిర్వహిస్తున్న వాహనసేవలలో భాగంగా ఈ రోజు కైలాసవాహనసేవ జరిపించబడుతుంది. ఈ వాహనసేవలో శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరింపజేసి, కైలాసవాహనంపై వేంచేబు చేయించి పూజాదికాలు చేయబడుతాయి.

### అక్టోబర్ 20 న కార్యక్రమాలు

అక్టోబర్ 20 న విజయదశమి సందర్భంగా ఉదయం గం. 6.00ల నుంచి విశేషపూజలు, గం. 9.15 లకు సహస్ర చండీపారాయణ పూర్వక శతచండీయాగ పూర్ణాహుతి, గం. 10.00లకు రుద్రయాగ పూర్ణాహుతి, కలశోద్వాసన, వసంతోత్సవం, అవభృథం తదితర విశేషపూజలు జరుగనున్నాయి. అ ల ా ే గ సాయంత్రం శ్రీభ్రమరాంబాదేవి అమ్మవారికి నిజరూపాలంకరణ, శ్రీస్వామిఅమ్మవార్లకు నందివాహనసేవ, రాత్రి గం. 7.00లకు ఆలయ ఉత్సవం, శమీపూజ, రాత్రి గం. 8.00లకు తెప్పోత్సవం తదితర కార్యక్రమాలు నిర్వహించబడుతాయి.

# ఎన్నికల నిబంధనలపై పూర్తి అవగాహనతో విధులు నిర్వహించాలి

**నామినేషన్ల స్వీకరణ, పరిశీలనలో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి**

**అఫిడవిట్లు, ఎన్నికల పత్రాలను నిబంధనల ప్రకారం తనిఖీ చేయాలి**

**సమన్వయం, సమయపాలనతో ఎన్నికల విధులు నిర్వహించాలి**

నంద్యాల, అక్టోబర్ 19: (మహి న్యూస్): స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా, ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, చట్టబద్ధమైన నిబంధనలకు అనుగుణంగా అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సూచించారు. సోమవారం మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో నిర్వహించిన మాస్టర్ ట్రైనర్ల శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. జెడ్పీటీసీ ఎన్నికల అధికారులు, నామినేషన్ల స్వీకరణ బాధ్యతలు నిర్వహించే సిబ్బందికి నామినేషన్ల దాఖలు, స్వీకరణ, పరిశీలన ప్రక్రియలపై మాస్టర్ ట్రైనర్లు సమగ్ర శిక్షణ అందించాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల చట్టాలు, నిబంధనలు, స్టాట్యూటరీ ఫారాలు, సంబంధిత మార్గదర్శకాలపై ప్రతి అధికారి పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని తెలిపారు.

### అఫిడవిట్ల పరిశీలనలో నిబంధనలే ప్రామాణికం

అభ్యర్థులు నామినేషన్లతో పాటు సమర్పించే అఫిడవిట్లలో అన్ని కాలమ్‌లను పూర్తిగా నింపారా లేదా పరిశీలించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి అంశాన్ని జాగ్రత్తగా తనిఖీ చేసి, పత్రాల చెల్లుబాటును ఎన్నికల చట్టాల ప్రకారం నిర్ధారించాలని సూచించారు. ఎలాంటి ఏకపక్ష నిర్ణయాలకు తావివ్వకుండా నిబంధనల ప్రకారమే నిర్ణయాలు తీసుకోవాలన్నారు.

### సమన్వయం, సమయపాలనతో విధులు నిర్వహించాలి

ఎన్నికల విధుల్లో అధికారులు, సిబ్బంది పరస్పర సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఎదురయ్యే ఒత్తిడిని సమర్థంగా ఎదుర్కొంటూ సంయమనం పాటించాలని, ఎవరైనా ఇబ్బందులు కలిగించినా సహనం కోల్పోకుండా వివాదాలకు తావివ్వకుండా విధులు పూర్తి చేయాలని సూచించారు.




### ఎన్నికల సామగ్రి పంపిణీకి ముందస్తు ఏర్పాట్లు

శిక్షణ అనంతరం అధికారులు నిర్ణీత సమయానికి పంపిణీ కేంద్రాలకు చేరుకోవాలని, ఎన్నికల సామగ్రిని ముందుగానే సక్రమంగా విభజించి అవసరమైన వివరాలను తనిఖీ చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎలాంటి గందరగోళం లేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ఓటర్ల జాబితాలు, పోలింగ్ కేంద్రాలు, పోలింగ్ సిబ్బంది, కౌంటింగ్ టేబుళ్లు, ఎన్నికల అధికారుల వివరాల్లో మార్పులు ఉంటే ఎప్పటికప్పుడు నవీకరించాలని సూచించారు. విధుల కేటాయింపు నుంచి ఎన్నికల సామగ్రి పంపిణీ వరకు ప్రతి దశలో అప్రమత్తంగా వ్యవహరించి, ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, సజావుగా నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు.

EDITOR and PUBLISHER and OWNED BY NEELI RAMASUBBAIAH, PUBLISHED AT # 87/985-V-P-C-29,VIJAYAPURICOLONY, BESIDE KENDRIYA VIDYALAYA SCHOOL, NEAR NADHYAL CHECKPOST, KURNOOL-518001,KURNOOL DIST, A.P PRINTED AT VSAR PRINTERS, KURNOOL-518001.RNI NO : APTEL/26/A3560. Cell 90 59 58 58 98. Email : mahinewsindia@gmail.com, website : https//epaper.mahinewsindia.com

## కూటమి ప్రభుత్వం 'చెప్పాం.. చేస్తున్నాం'..
# హామీల అమలుపై ప్రజల్లోకి వెళ్లాలి
### ప్రత్యేక పోస్టర్‌ను ఆవిష్కరించిన రాజంపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు



రాజంపేట, మహి న్యూస్ అక్టోబర్ 19: రాజంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల సమగ్ర సమాచారంతో రూపొందించిన లి'చెప్పాం.. చేస్తున్నాం'లి ప్రత్యేక పోస్టర్‌ను రాజంపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2024 ఎన్నికల్లో ప్రజలు కూటమి ప్రభుత్వంపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు. వాగ్దానాలను మాటలకే పరిమితం చేయకుండా చేతల్లో చూపిస్తూ రాష్ట్ర



పునర్నిర్మాణానికి ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాల ద్వారా సంక్షేమ ఫలాలను ప్రజలకు అందిస్తున్నామని వివరించారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, దీపం--2.0 పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లు, స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు అమలవుతున్నాయని తెలిపారు. సంక్షేమ పథకాలతో పాటు పేదలకు గృహ నిర్మాణం, తాగునీటి సదుపాయాలు, విద్యుత్ కనెక్షన్లు, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో రహదారుల నిర్మాణం, వీధి దీపాల ఏర్పాటు వంటి మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే ప్రభుత్వానికి బలమని పేర్కొంటూ.. పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటికీ వెళ్లి 'చెప్పాం.. చేస్తున్నాం' పోస్టర్‌లోని అంశాలను ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగేందుకు ప్రజల మద్దతు అవసరమని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు ఇతర ఎన్నికల్లోనూ కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

# జయములివ్వవే.. మానసా దేవి!
### మానసా దేవి ఆలయంలో మహిళల ప్రత్యేక పూజలు



కడప జిల్లా/సిద్ధవటం, అక్టోబర్ 19, (మహి న్యూస్): కడప--చెన్నై జాతీయ రహదారిపై కనుమలోపల్లి గ్రామ సమీపంలో వెలసిన శ్రీ మానసా దేవి ఆలయంలో సోమవారం మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవీ శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా అమ్మవారి మూలవిరాట్‌కు విశేష పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త లక్ష్మయ్య మాట్లాడుతూ.. దసరా మహోత్సవాలను పురస్కరించుకుని గత తొమ్మిది రోజులుగా అమ్మవారికి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అమ్మవారి పారాయణంలో కడప, ప్రొద్దుటూరు, బద్వేలు, కమలాపురం ప్రాంతాలకు చెందిన మహిళా భక్తులు పాల్గొని అమ్మవారి సేవలో తరించారని పేర్కొన్నారు. కడప నగరానికి చెందిన సందీప్ కుమార్ కుటుంబ సభ్యులు భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. కడప సత్యసాయి ట్రస్ట్ సేవా సమితి సభ్యులు కూడా అమ్మవారి పారాయణంలో పాల్గొన్నారని వివరించారు. ఆలయ సంప్రదాయాల ప్రకారం వేద మంత్రాల నడుమ వారిని ఘనంగా సత్కరించి అమ్మవారి చిత్రపటాలను అందజేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి శర్మతో పాటు పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.





# మద్యం విక్రయాల్లో సమయపాలన పాటించాలి
### నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేస్తాం



కడప జిల్లా/సిద్ధవటం, అక్టోబర్ 19, (మహి న్యూస్): స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని మద్యం దుకాణాల లైసెన్సుదారులు నిబంధనల ప్రకారం సమయపాలన పాటిస్తూ మద్యం విక్రయాలు చేపట్టాలని ఎక్సైజ్ సీఐ రాజశేఖర్ సూచించారు. సోమవారం సిద్ధవటంలోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎక్సైజ్ పరిధిలోని ఒంటిమిట్ట, సిద్ధవటం, అట్లూరు మండలాల్లో మొత్తం ఆరు మద్యం దుకాణాలు ఉన్నాయని తెలిపారు. ఆయా దుకాణాల లైసెన్సుదారులు నిర్దేశించిన సమయాల్లోనే మద్యం విక్రయాలు జరపాలని స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికల నేపథ్యంలో అక్రమ మద్యం విక్రయాలను అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయించినా, అక్రమ మద్యం వ్యాపారానికి పాల్పడినా సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ నారాయణ, స్థానిక సిబ్బంది పాల్గొన్నారు.

# మహిషాసుర మర్దిని అలంకరణలో దుర్గామాత
### ప్రత్యేక అలంకరణలో భక్తులకు అమ్మవారి దివ్యదర్శనం



కడప జిల్లా/సిద్ధవటం, అక్టోబర్ 19, (మహి న్యూస్): దేవీ శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా సిద్ధవటం మండలం సాయినగర్‌లోని శ్రీ భద్రావతి భావనారాయణ స్వామి, సీతారామ లక్ష్మణుల ఆలయంలో కొలువుదీరిన శ్రీ దుర్గామాత సోమవారం మహిషాసుర మర్దిని అలంకరణలో భక్తులకు దివ్యదర్శనం ఇచ్చారు. అమ్మవారిని దర్శించుకునేందుకు మహిళా భక్తులు ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అమర్‌నాథ్ శర్మ మాట్లాడుతూ.. దేవీ శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా తొమ్మిదో రోజు అమ్మవారికి విశేష పూజలు నిర్వహించినట్లు తెలిపారు. పీఆర్‌బీ హ్యాండ్లూమ్స్ అధినేత పుత్త రామభద్రయ్య కుటుంబ సభ్యులు ఉత్సవాల కోసం దుర్గామాత విగ్రహాన్ని ఉచితంగా సమర్పించి సహకరిస్తున్నారని పేర్కొన్నారు. సోమవారం రాత్రి అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక భజన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు పాల్గొన్నారు.

# ప్రశాంత ఎన్నికల నిర్వహణకు పటిష్ట చర్యలు
### నామినేషన్ల ప్రక్రియ సజావుగా సాగేలా భద్రతా ఏర్పాట్లు



కడప జిల్లా/సిద్ధవటం, అక్టోబర్ 19, (మహి న్యూస్): సిద్ధవటం మండలంలో స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు మండల ప్రత్యేక అధికారి, ఎన్నికల రిటర్నింగ్ అధికారి కృష్ణయ్య తెలిపారు. ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ సజావుగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. నామినేషన్ల స్వీకరణ సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు భద్రతను కట్టుదిట్టం చేస్తున్నట్లు వెల్లడించారు. ఎన్నికల ప్రక్రియలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు కృష్ణయ్య పేర్కొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల సమస్యలపై ఫిర్యాదులకు కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు



మదనపల్లి, మహి న్యూస్, అక్టోబర్ 19: అన్నమయ్య జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ప్రజలు, సంబంధిత వర్గాలు ఎదుర్కొనే సమస్యలు, ఫిర్యాదుల స్వీకరణ కోసం మదనపల్లి కలెక్టరేట్ 24/7 ప్రకారం లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కంట్రోల్ రూమ్ నిర్వహణకు సంబంధించి హౌసింగ్ మరియు మెప్మా పీడీ లను నోడల్ అధికారులుగా నియమించినట్లు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఏవైనా సమస్యలు, ఫిర్యాదులు లేదా ఇతర అంశాలు ఉంటే ప్రజలు 08571-293001 నంబర్‌కు ఫోన్ చేసి తెలియజేయవచ్చని సూచించారు. అందిన ఫిర్యాదులపై సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకుంటారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# మదనపల్లిలో జడ్పీటీసీ నామినేషన్ కేంద్రం
### మండలాలలో ఎంపీటీసీల నామినేషన్ కేంద్రాలు
### నామినేషన్ కేంద్రాల్లో... పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలి
### నామినేషన్ల స్వీకరణలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా చూడాలి

మదనపల్లె, మహి న్యూస్ అక్టోబర్ 19: అన్నమయ్య జిల్లాలో రెండో సాధారణ ఎన్నికలు--2026 నిర్వహణలో భాగంగా జడ్పీటీసీ అభ్యర్థుల నామినేషన్ల స్వీకరణకు మదనపల్లె పట్టణంలోని వశిష్ట పాఠశాల సమీపంలో, నిమ్మనపల్లె రోడ్డులో ఉన్న జీఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాలలో నామినేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే ఎంపీటీసీలకు సంబంధించి ఆయా ఏర్పాటుచేసిన నామినేషన్ కేంద్రాలలో స్వీకరించడం జరుగుతుందన్నారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా పారదర్శకంగా, ప్రశాంతంగా, నిబంధనల ప్రకారం నిర్వహించేందుకు అవసరమైన అన్ని ముందస్తు ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. నామినేషన్ కేంద్రంలో అభ్యర్థులకు, ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, ఏర్పాట్లలో ఎటువంటి లోటుపాట్లకు తావులేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నామినేషన్ల స్వీకరణకు అవసరమైన గదులు, మౌలిక సదుపాయాలు, రికార్డుల నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, అభ్యర్థులు మరియు వారి ప్రతినిధుల రాకపోకలకు సంబంధించిన ఏర్పాట్లను ముందుగానే పరిశీలించి సిద్ధం చేయాలని జడ్పీ సీఈవో లక్ష్మీపతిని ఆదేశించారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనలు, విధివిధానాలను ఖచ్చితంగా పాటిస్తూ నామినేషన్ల స్వీకరణ చేపట్టాలని, ప్రతి దశలో అప్రమత్తంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. నామినేషన్ కేంద్రంలో విధులు కేటాయించిన అధికారులు, సిబ్బంది తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని, నామినేషన్ల స్వీకరణకు సంబంధించి అభ్యర్థులకు అవసరమైన సమాచారం అందుబాటులో ఉంచాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, నామినేషన్ కేంద్రంలో తలెత్తే సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియలో ఎన్నికల సంఘం నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తూ, ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా పూర్తి బాధ్యతతో విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సంబంధిత అధికారులకు స్పష్టం చేశారు.

# ఎన్నికల శిక్షణ విజయవంతం
### 111 మంది మాస్టర్ ట్రైనర్లు, 26 మంది మైక్రో అబ్జర్వర్లకు శిక్షణ

అన్నమయ్య జిల్లా/మదనపల్లె, అక్టోబర్ 19 (మహి న్యూస్):: అన్నమయ్య జిల్లా స్థాయిలో మాస్టర్ ట్రైనర్లు, మైక్రో అబ్జర్వర్లకు నిర్వహించిన ఎన్నికల శిక్షణ కార్యక్రమం సోమవారం మదనపల్లెలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పరిశీలకులు బాలకృష్ణ ప్రారంభించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి 111 మంది మాస్టర్ ట్రైనర్లు, 26 మంది మైక్రో అబ్జర్వర్లు హాజరయ్యారు. జిల్లా స్థాయి ఎన్నికల శిక్షణ కార్యక్రమ నోడల్ అధికారులు మాధవ కృష్ణారెడ్డి, ప్రత్యేక ఉప కలెక్టర్ (హెచ్ఎన్ఎస్ఎస్), డాక్టర్ కె. సుబ్రహ్మణ్యం, జిల్లా విద్యాశాఖ అధికారి, నాగేశ్వరరావు, డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఆధ్వర్యంలో శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా వనరుల వ్యక్తులు మాస్టర్ ట్రైనర్లకు బ్యాలెట్ బాక్సుల నిర్వహణ, ఎన్నికల నియమ నిబంధనలు, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన విధివిధానాలపై సమగ్ర అవగాహన కల్పించారు. శిక్షణలో పాల్గొన్న అధికారులు తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఎన్నికల సమయంలో అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించేలా అవసరమైన అవగాహన కల్పించడమే ఈ శిక్షణ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.

# ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ విడుదల
### రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా



మదనపల్లి, మహి న్యూస్ అక్టోబరు 19: ఈ నెల 14 వ తేది ఎన్నికల షెడ్యూల్‌లో ప్రకటించిన విధముగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని, ఈ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు పకడ్బందీగా తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా జిల్లా కలెక్టర్లు, ఎస్పీలను ఆదేశించారు. జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల నోటిఫికేషన్ జారీ నేపథ్యంలో... ఎన్నికల నిర్వహణపై జిల్లా కలెక్టర్లు ఎస్పీలు, ఎన్నికల అబ్జర్వర్లతో రాష్ట్ర ఎన్నికల కమిషన్ కార్యాలయం నుంచి రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యదర్శి డా. ఏ. మల్లిఖార్జున, ఐజీ బి. రాజకుమారి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ మైలవరపు వెంకట రామకృష్ణ తేజ లతో కలిసి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు మదనపల్లి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో... జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, ఎస్పీ ధీరజ్ కునుబిల్లి, జనరల్ అబ్జర్వర్ జి. బాలకృష్ణ, ఎన్నికల వ్యయ పరిశీలకురాలు ఎం. బబిత, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ హాజరయ్యారు. వీసీలో ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ... రాష్ట్రంలో మొత్తం 28 జిల్లా ప్రజా పరిషత్‌ల పరిధిలో 659 జెడ్పీటీసీ స్థానాలకు, 659 మండల ప్రజా పరిషత్‌ల పరిధిలో 9,829 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.



**పోలింగ్ కేంద్రాలు, భద్రతా ఏర్పాట్లు:**

ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల కోసం పోలింగ్ కేంద్రాలను నిబంధన మేరకు పక్కగా ఏర్పాటు చేయాలన్నారు. వీటిలో సున్నితమైన పోలింగ్ కేంద్రాలు, అత్యంత సున్నితమైన పోలింగ్ కేంద్రాలు వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని సూచించారు. నామినేషన్ కేంద్రాల్లో శాంతిభద్రతల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా తీసుకోవాల్సిన చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని, నామినేషన్ ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అవసరమైన ముందస్తు ప్రక్రియలను పూర్తిచేసి, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషనర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో చేపట్టిన చర్యలను జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీలు ఎన్నికల కమిషనర్ కు వివరించారు. ఈ సమావేశంలో డిఆర్‌ఓ వెంకటేష్, జడ్పీ సీఈవో లక్ష్మీపతి, డిప్యూటీ సీఈవో కేవెల్ ప్రభాకర్ రావు, డిపిఓ రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 21న ప్రారంభమయ్యే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్లకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి
### నామినేషన్ కేంద్రాల్లో ప్రశాంత వాతావరణం, కట్టుదిట్టమైన భద్రతకు ప్రాధాన్యత
### నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు
### -- జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, ఎస్పీ ధీరజ్ కునుబిల్లి

మదనపల్లి, మహి న్యూస్ అక్టోబర్ 19: అన్నమయ్య జిల్లాలో జరగనున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియను ప్రశాంతంగా, పారదర్శకంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశించారు. సోమవారం మదనపల్లి కలెక్టరేట్‌లోని సమావేశ మందిరం నుంచి జిల్లాలోని డివిజనల్ స్థాయి అధికారులు, ఎస్డీపీవోలు, రిటర్నింగ్ అధికారులు, తహసీల్దారులు, ఎంపీడీవోలు, పోలీస్ స్టేషన్ల ఎస్‌హెచ్‌వోలు, సీఐలు, ఇతర మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎన్నికల సన్నద్ధత, నామినేషన్ కేంద్రాల ఏర్పాట్లు, భద్రతా చర్యలపై సమీక్షించారు.



**నామినేషన్ కేంద్రాల్లో మౌలిక వసతులు పూర్తి చేయాలి**

జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ, నామినేషన్ల స్వీకరణకు నిర్దేశించిన సమయానికి ముందే అన్ని కేంద్రాల్లో అవసరమైన మౌలిక వసతులు సిద్ధం చేయాలని ఆదేశించారు.



నామినేషన్ కేంద్రాల వద్ద కాంపౌండ్ వాల్స్, గేట్లు, తాళాలు, బారికేడ్లు, ప్రవేశ మార్గాలు తదితర ఏర్పాట్లను పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న పనులను మంగళవారం సాయంత్రంలోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. నామినేషన్ కేంద్రాల వద్ద అభ్యర్థులు, ఎన్నికల సిబ్బంది, అనుమతి పొందిన వ్యక్తులకు మాత్రమే నిబంధనల మేరకు ప్రవేశం కల్పించాలని, అనవసరమైన జనసమూహాలు ఏర్పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. నామినేషన్ల ప్రక్రియలో ప్రతి అధికారి తనకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని, ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు.

**నిషేధాజ్ఞల అమలులో నిర్లక్ష్యం వద్దు**

నామినేషన్ కేంద్రాల పరిసరాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. సంబంధిత అధికారులు నిషేధాజ్ఞల అమలుకు అవసరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, వాటి గురించి ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. నామినేషన్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, అవసరమైన ప్రాంతాల్లో అదనపు భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు. సమస్యాత్మక ప్రాంతాలను ముందుగానే గుర్తించి, ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు.

**శాంతిభద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా ఉండాలి - ఎస్పీ**



జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి మాట్లాడుతూ, నామినేషన్ల ప్రక్రియలో శాంతిభద్రతల పరిరక్షణ అత్యంత కీలకమని, ప్రతి పోలీస్ అధికారి అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన వారెవరైనా సరే, నామినేషన్ కేంద్రాల వద్ద అనవసరంగా గుమిగూడకుండా చూడాలని, ఎన్నికల ప్రక్రియకు ఆటంకం కలిగించే చర్యలను ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. సమస్యాత్మక వ్యక్తులను ముందుగానే గుర్తించి, చట్టప్రకారం బైండోవర్ చర్యలు చేపట్టాలని, గతంలో వివాదాలు లేదా హింసాత్మక ఘటనలకు సంబంధించి కేసులు ఉన్న వ్యక్తులపై నిబంధనల మేరకు నిఘా ఉంచాలని పోలీస్, రెవెన్యూ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. నామినేషన్ కేంద్రాల వద్ద అవసరాన్ని బట్టి 100 మీటర్ల పరిధితో పాటు అదనపు బఫర్ జోన్ ఏర్పాటు చేసి, బారికేడ్ల ద్వారా జనసమూహాలను నియంత్రించాలని సూచించారు. ప్రతి కేంద్రం వద్ద స్థానిక పోలీస్ అధికారులు, తహసీల్దారులు, ఎంపీడీవోలు పరస్పర సమన్వయంతో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించాలని తెలిపారు.

**వీడియో రికార్డింగ్, డ్రోన్లతో నిరంతర నిఘా**

సున్నితమైన, సమస్యాత్మక ప్రాంతాల్లో అవసరాన్ని బట్టి డ్రోన్లను వినియోగించి పరిస్థితులను పర్యవేక్షించాలని ఎస్పీ సూచించారు. ఎన్నికల నిబంధనల ఉల్లంఘనలు, అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకుంటే మొబైల్ కెమెరాల ద్వారా వీడియో రికార్డింగ్ చేసి, సంబంధిత అధికారులకు వెంటనే సమాచారం అందించాలని ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పర్యవేక్షణ బృందాలు, ఫ్లయింగ్ స్క్వాడ్లు, పోలీస్ బృందాలు సమన్వయంతో పనిచేయాలని, సమస్య తలెత్తిన వెంటనే సంబంధిత ప్రాంతానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకురావాలని తెలిపారు. ప్రతి బృందం తక్షణ స్పందన బృందంగా పనిచేస్తూ, అవసరమైన ఆధారాలను సేకరించి చట్టపరమైన చర్యలకు సహకరించాలని సూచించారు.



**అధికారుల సమన్వయంతోనే సజావుగా ఎన్నికలు**

ఎన్నికల నిర్వహణలో ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, విధుల్లో నిర్లక్ష్యం లేదా అలసత్వం ప్రదర్శించకుండా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్, ఎస్పీ స్పష్టం చేశారు. నామినేషన్ల స్వీకరణ నుంచి భద్రత, జనసమూహాల నియంత్రణ, ఎన్నికల నిబంధనల అమలు వరకు ప్రతి అంశాన్ని ముందస్తు ప్రణాళికతో నిర్వహించాలని సూచించారు. ప్రజాస్వామ్య ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించేలా, అందరికీ సమాన అవకాశాలు కల్పిస్తూ, ప్రశాంత వాతావరణంలో నామినేషన్ల ప్రక్రియ పూర్తయ్యేలా అన్ని శాఖల అధికారులు సమష్టిగా కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ, సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్‌ఓ వెంకటేష్, ఆర్డీవోలు శ్రీనివాస్, విజయలక్ష్మి, జడ్పీ సీఈవో లక్ష్మీపతి, డిప్యూటీ సీఈవో కేవెల్ ప్రభాకర్ రావు, డిపిఓ రాధమ్మ, డీఎస్పీలు, సీఐలు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు, జిల్లాస్థాయి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

EDITOR and PUBLISHER and OWNED BY NEELI RAMASUBBAIAH, PUBLISHED AT #1/704, PARK STREET, NEAR OLD BUSTAND, JAMMALAMADUGU-516434,YSR KADAPA DIST, A.P
PRINTED AT VSAR PRINTERS, YSR KADAPA DIST, 516004. RNI NO : APTEL/25/A0108. Cell 90 59 58 58 98. Email : mahinewsindia@gmail.com, website : https//epaper.mahinewsindia.com